ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 28-12-2025 పేజీలు : 16

# వణికిస్తున్న చలి



**పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**ఇళ్ల నుంచి బయటికి రావాలంటే వనికిపోతున్న ప్రజలు**

టేకులపల్లి విజన్ ఆంధ్ర (డిసెంబర్ 27) : చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతోంది. మండలంలో చలి ప్రభావం తీవ్రరూపం దాల్చింది. గతవారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ మాసంలోనే చలి తీవ్రత ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలాఉ ంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

5 లో...

# కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని నిరసన

## బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్


హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గాంధీ చౌక్ వద్ద బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులు దఅష్టిలో పెట్టుకొని సోనియా గాంధీ గారు మన్మోహన్ సింగ్ నాయకత్వంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని



9 లో...

# చెరువులో ముసలి పట్టుకునేది ఎప్పుడో

## - భయాందోళనలకు గురవుతున్న రైతులు,



మర్పల్లి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని నర్సాపూర్ తాండా లోని చెరువులో ముసలి ఉండడంతో వివిధ మాధ్యమాల ద్వారా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందడంతో గత రెండు నెలల క్రితం ఫారెస్ట్ ఆఫీసర్ చెరువు ను పరిశీలించి ముసలి ఉ ందని నిర్ధారణ చేశారు. అనంతరం గ్రామస్తులకు రైతులకు పశువుల కాపరులకు చెరువు వద్దకు వెళ్లకూడదని త్వరలోనే ఉన్నత అధికారులకు నివేదిక అందించి ముసలిని పట్టుకునే విధంగా చర్యలు చేపడతామని అప్పటివరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసి వెళ్లిపోయారు. అధికారులు వచ్చి రెండు నెలల గడుస్తున్న ఇప్పటివరకు ముసలిని పట్టుకోకపోవడంతో పశువుల పెంపకం దారులు చెరువులు చేపలను పట్టేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు.

6 లో...

# బేల పోలీస్ స్టేషన్ను పరిశీలించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

- స్టేషన్ పరిసరాలను, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ.
- సాయంత్రం సమయాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలి.
- సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచన.

12 లో...

# పట్టణంలో చైనా మాంజా పై ఆకస్మిక తనిఖీలు

- నిషేధిత చైనా మాంజా విక్రయించిన జైలు తప్పదు
- రెండు రోజుల్లో వన్ టౌన్ పరిధిలో నలుగురిపై, 4 కేసులు నమోదు
- శుక్రవారం కేసులో కూరగాయల శ్రీనివాస్ అరెస్ట్.

రూ 21,800/- విలువగల 32 చరకాల చైనా మాంజా స్వాధీనం

వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్.

13 లో...

# నిషేధిత చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు

- హుస్నాబాద్ లో పలు దుకాణాలలో తనిఖీలు
- హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రధాన నేరాలు తగ్గింపు



- ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థతో నేరాల నియంత్రణ
- నూతన సంవత్సరంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

8 లో...

# చిరుత దాడిలో లేక దూడ మృతి

నిజాంసాగర్/ డిసెంబర్ 27( విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలలో చిరుత పులి సంచరిస్తూ కలకలం రేపుతుంది. శుక్రవారం రాత్రి వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెరువు ముందు తండాలో చిరుత సంచరించింది. తండాకు చెందిన లాల్ సింగ్ అనే రైతుకు చెందిన ఆవుల మంద పై చిరుత ఒక్కసారిగా దాడి చేసి ఓ దూడను హతమార్చింది. గత కొద్ది రోజులుగా చిరుత సంచరిస్తుందని తెలిసిన, అధికారులు కనీసం ప్రజలను అప్రమత్తం తాండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



10 లో...



## శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు బాల బ్రహ్మానంద సరస్వతి

గద్వాల డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) మల్దకల్: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి దైవనామ స్మరణ ఎల్లప్పుడూ ఉంటేనే వారి జీవనం సాఫీగా ఉంటుందని దైవచింతనలేని మానవునికి ఆందోళనలు మానసిక ప్రశాంతత లేకపోవడం జరుగుతుందని నైమిశారణ్య శ్రీ వారాహి పీఠాధిపతులు హిందూ ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. శనివారం ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు శ్రీ వేంకటేశ్వర తత్వాన్ని గురించి వివరించారు. ప్రతిరోజు నిత్య కర్మలలో పూజాదికాలు దైవ నామ స్మరణ అలవాటుగా చేసుకోవాలని, అప్పుడే వారి జీవనం మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. అనంతరం ఈవో సత్య చంద్రారెడ్డి స్వామీజీకి సన్మానించారు. పట్వారి అరవిందరావు స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించారు.

## బీఆర్ఎస్ పార్టీ మారే ప్రసక్తే లేదు

### - ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి



గజ్వేల్, 27 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర): బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాను బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ కేవలం దుష్ప్రచారం మాత్రమేనని, కేసీఆర్ నాయకత్వంలోనే తాను కొనసాగుతానని, పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉంటానని ఆయన పునరుద్ఘాటించారు. కార్యకర్తలు, అభిమానులు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మి ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. తాను పార్టీకి విధేయుడిగా ఉంటానని, భవిష్యత్తులో కూడా బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని ఆయన తేల్చి చెప్పారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి: భోస్లే మోహన్ రావ్ పటేల్

బైంసా డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర): విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మోహన్ రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావ్ పటేల్ పిలుపునిచ్చారు, మాటేగాం, వానల్ పాడ్ గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్ ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి, ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



# మరమ్మతుకు గురైన మోటార్‌ను బాగు చేయించిన సర్పంచ్



తానూర్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): మండలంలోని బొంద్రేట్ గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది, గత కొన్ని ఏళ్లుగా మరమ్మతుకు గురై నిరుపయోగంగా ఉన్న గ్రామ పంచాయతీ బోరు మోటార్‌కు శనివారం నూతన సర్పంచ్ రవీందర్ పటేల్ షిండే చొరవతో పునరుద్ధరణ పనులు చేపట్టారు, ?గ్రామంలో త్రాగునీటి ఎద్దడిని గమనించిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులతో కలిసి స్వయంగా పర్యవేక్షించి, మొరాయించిన మోటార్‌కు మరమ్మతులు చేయించారు, అనంతరం నీటి సరఫరాను పునరుద్ధరించి ప్రజల దాహార్తిని తీర్చారు, ఏళ్ల తరబడి మూలన పడ్డ మోటార్‌ను బాగు చేయించి, తమకు నీటి సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంపై హర్షం వ్యక్తమవుతోంది, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో గొర్రెలు-మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



తుంగతుర్తి డిసెంబర్ 27( విజన్ ఆంధ్ర ) : తుంగతుర్తి మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో ఈరోజు గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ప్రారంభించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గొర్రెలు మేకల పెంపకదారులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ మందలను ఆరోగ్యంగా ఉంచుతూ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ బి. రవి ప్రసాద్ పశుమిత్ర గణేష్ పాల్గొన్నారు. అలాగే గొర్రెల పెంపకదారులు ఉప్పుల ఇస్తారి, మల్లమ్మ, వెంకన్న, బొంకూరి నవీన్, గణేష్, గంగరాజు, మున్న మున్న, సందీప్, బోర లింగన్న, మహేష్, లింగయ్య, బొంకూరి ఎల్లయ్య, బొజ్జ వెంకట్, నరసయ్య, రవి, మున్నా, సోమయ్య, కొండా వెంకన్న తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 3,500 గొర్రెలకు మరియు 750 మేకలకు నట్టల నివారణ మందులను ఉచితంగా త్రాగించడం జరిగిందని పశువైద్య అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉమేష్ గౌడ్ చే మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రేగొండ,డిసెంబర్27( విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రానికి చెందిన యం డి. రాజాసాహెబ్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్ శనివారం మృతుని కుటుంబాన్నీ పరామర్శించి రూ. 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి, గౌడ సంఘం అధ్యక్షులు తడక మల్లేష్ గౌడ్, నాయకులు గండి శంకర్, మాడగాని శంకర్, పాలకుర్తి బొందయ్య,గండి తిరుపతి, వడ్లకొండ రమేష్, మైనార్టీ నాయకులు ఎండి అక్బర్, ఎండి తాజుద్దీన్, ఎండి అఫ్జల్, ఎండి రాయసాబ్, ఎండి బాబు, మైనుద్దీన్ బాషా, మోటపోతుల సంతోష్, గుండెబోయిన శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి మహాసేన (మాదిగ) యూత్ విరాళం

వేములవాడ ఆర్ సి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) శనివారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కనగర్తిలో పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా మహాసేన (మాదిగ) యూత్ ఆధ్వర్యంలో హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ కు రూ.5,000/- విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, "తాము చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవాలనే భావనతో యువత ముందుకు రావడం ఎంతో అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహాసేన యూత్ సభ్యులను హెడ్ మాస్టర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాల అభివృద్ధికి ఇలాంటి సహకారం మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

ఆలంపూర్ డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు చెందిన 34 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ( 8 లక్షల 29వేల 500 రూపాయలను) లబ్ధిదారులకు ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గజ్వేల్ న్యూరో హాస్పిటల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ



గజ్వేల్, 27 డిసెంబర్ 2025 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో శనివారం నాడు 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గజ్వేల్ న్యూరో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ భాను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ న్యూరో హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో న్యూరో సేవలను అందిస్తున్న గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, హాస్పిటల్ లో న్యూరో కి సంబంధించిన అన్ని అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నావని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది యాదగిరి, కరుణాకర్, నవీన్, శ్రీకాంత్, మధు, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా కృషి చేస్తా –బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు



గంభీరావుపేట డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా వంతుగా సహకారం అందిస్తానని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు అన్నారు, శనివారం రోజున నూతనంగా ఎన్నిక కాబడ్డ రాజుపేట గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని సర్పంచు శిరీష నరేష్, ఉపసర్పంచ్ బండి రాజశేఖర్, వార్డు సభ్యులు గొల్ల నవనీత నరేష్, పెద్ది లక్ష్మణ్, ముడికె దేవవ్వ, దిడ్డి సింధుజ నవీన్, ముడికె సురేష్, ముడికె ప్రసాద్, అల్లే రాజహంస సత్యం లను శాలువాలతో పర్ష హన్మాండ్లు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజుపేట గ్రామంతో తనకు విడదీయలేని బంధం ఉన్నదని ఈ గ్రామ ప్రజల సపోర్టు ఎప్పుడు మర్చిపోలేదని అన్నారు. గెలిచిన పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి మంచి చెడు చూసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా పాలకవర్గానికి పర్ష హన్మాండ్లు సూచించారు, గంభీరావుపేట మండలంలోని అత్యంత యువ గ్రామపంచాయతీ పాలకవర్గం గా రాజుపేటకు ప్రత్యేక దక్కుతుందన్నారు, ఈ నూతన పాలకవర్గం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి నిధులు, ప్రత్యేక నిధులు మంజూరు కు చొరవ చూపుతానని ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో నాయకులు దిడ్డి కిష్టయ్య అల్లే రాజయ్య గటి కే శ్రీనివాస్ బండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క- సారక్క ఆశీర్వాదం బోథ్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి : ఆడే గజేందర్

బోథ్, డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవడంపై బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమ్మక్క%-%సారక్కలకు మొక్కు తీర్చుకున్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీకి ఈ ఘన విజయం దక్కిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రంగా ఉన్న బోథ్ మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఆనందకరమన్నారు.

సమ్మక్క%-%సారక్క దేవతల ఆశీస్సులతో బోథ్ నియోజకవర్గం నిరంతరం అభివృద్ధి చెందాలని, ప్రజలకు మరింత సేవ చేయడానికి పార్టీ కట్టుబడి ఉందని ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఈ విజయం పార్టీ కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా ఉండి, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.లి

# వైభవంగా అయ్యప్ప స్వామి మండల పూజా మహోత్సవం...



బోధన్, డిసెంబర్27 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ భీముని గుట్ట పై గల శ్రీ ఏక చక్రపుర అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజా మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పురానిక్ సంతోష్ శర్మ వేద మంత్రోచ్ఛరణల నడుమ వేకువ జామునుండి స్వామి వారికి సుప్రభాత సేవ, అభిషేకం, సహస్రనామాలు, హారతి, గణపతి పూజ, పుణ్యహావచనము, మాతృక పూజ, నాంది, పంచగవ్యమేళన, ప్రాషన, ప్రోక్షానములు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మోత్కూరి సాయిలు, సిర్ప సుదర్శన్ గురుస్వాముల 18సంవత్సరాల శబరిమల యాత్రను పురస్కరించుకొని జగజ్జీవన్ గురుస్వామి చే ఋషితుల్య పూజ, అవభృతస్నానం, గురూపదేశము, దండ ప్రధానోత్సవం చేపట్టారు. ఈ సందర్బంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా ట్రస్ట్ ప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



# విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం...

## - సర్పంచ్ ను అభినందించిన కళాశాల ప్రిన్సిపల్

కారేపల్లి,డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) : కారేపల్లి సర్పంచ్ గా ఎన్నికైన మేదరి ప్రతాప్ (టోనీ) ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్ విజయ కుమారి అభినందించారు.శనివారం జూనియర్ కళాశాలలో సర్పంచ్ టోనీ కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.సమాజంలో కీలకమైన పాత్ర విద్యార్థులదని,అలాంటి విద్యార్థులు మత్తుకు బానిసై బాధ్యతలు విస్మరించకూడదని కళాశాలకు,తల్లిదండ్రులకు గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సర్పంచ్ అన్నారు.విద్యకు,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తాననీ,తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధారాణి, శ్రీనివాస్,వేణు,దుర్గా ప్రసాద్ అధ్యాపకులు, విద్యార్థులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపూర్ లో దర్నా

## -అర్హులైన పేదవారికి ఇళ్ల స్థలాలు కేటాయించా

## -పేదల గోసలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## -పేదల అండగా స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

నర్సాపూర్ 27డిసెంబర్ (విజన్ఆంధ్ర) నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ పట్టణంలో నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి ,నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్ గౌడ్ గురు స్వామి గారులి డిమాండ్ చేశారు.శనివారం భారాస ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తయిన ఇళ్ల వద్ద ధర్నా చేపట్టారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నర్సాపూర్ పట్టణానికి కేటాయించిన 500 ఇళ్లలో. 252 ఇళ్లు పూర్తయ్యాయని, వాటిని అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మధ్యలో ఆపేసిన 248 ఇళ్లను కూడా పూర్తి చేసి పేదలకు అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దయేతున పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివాహానికి 14,500 విరాళం

## సేవానే మనది ప్రతిఫలం ఆ భగవంతునిది........

## బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవాలు.......

బాన్సువాడ డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర). బీర్కూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వివాహానికి 14,500 విరాళంగా ఇవ్వడం జరిగింది. బీర్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద ముస్లిం కుటుంబం అలీమా బీ చిన్న కూతురు సనా అనే అమ్మాయి పెళ్లి ఈ నెల డిసెంబర్ 28 ఉంది. వాళ్ళ అమ్మ వారం రోజుల క్రితం వచ్చి మన లయన్స్ క్లబ్ నుండి ఏదైనా సహాయం చేస్తారా అని లయన్స్ సభ్యులని కోరడం జరిగింది. మేము అందరం వెంటనే స్పందించి మన బీర్కూర్ లయన్స్ క్లబ్ సభ్యులు అందరూ కలిసి 14,500 రూపాయలు వాళ్ళింటికి వెళ్లి ఈ రోజు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో లయన్స్ అధ్యక్షులు సితలే రమేష్, ట్రెజరార్ మేకల గాలయ్య, జోన్ చైర్మన్ కొట్టురీ సంతోష్ గుప్త, సీనియర్ లయన్స్ సభ్యులు మేకల విఠల్, దత్తు బాబు, కిషోర్ ప్రభుదాస్ పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

## ఎమ్మెల్యే గండ్ర జిఎస్సార్..



రేగొండ డిసెంబర్ 29 (విజన్ ఆంధ్ర) : క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రేగొండ మండలంలో కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు సహకారాలతో రంగయ్యపల్లి గ్రామ యువత క్రికెట్ క్లబ్, ఆధ్వర్యంలో సాయిరాం సామిల్ %d% టింబర్ డిపో వెనుక మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. గ్రామంలో ప్రభుత్వ భూమి కలిగింటే వారికి క్రీడా భవనం ఏర్పాటు చేస్తానని వారు తెలిపారు.. ఓటమి గెలుపు నకు నాంది పలుకుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొద్దిసేపు క్రీడాకారులతో ఆడి ఉత్తేజపరిచారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య,మాజీ %జుఖఎం% ఛైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు కాంగ్రెస్ జిల్లా నాయకులు ,మోడెమ్ ఉమేష్ గౌడ్,మేకల బిక్షపతి,మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి,మాజీ ఎంపిటిసి మైస సుమలత బిక్షపతి,మాజీ ఎంపీటీసీపీ పోరం అధ్యక్షుడు పట్టెం శంకర్,గ్రామ సర్పంచ్ వారణాశి మౌనిక అంజి, గ్రామ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డి,యూత్ నాయకులు కొమురాజు భాస్కర్,మేనేజ్మెంట్ పున్నం అరుణ్, రంగయ్యపల్లి ఉప సర్పంచ్ పెండ్ల శ్రవణ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

# బంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులకు బేలలో నిరసన




బేల మండల కేంద్రంలోని స్థానిక శివాజీ కూడలి వద్ద విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బంగ్లాదేశ్ లో హిందువులనే టార్గెట్ చేసి దాడికి పాల్పడుతున్నారని ఉద్దేశ్యంతో శనివారం అంతరాష్ట్ర రహదారి 353బి పైన దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ జిల్లా ధర్మ ప్రచార ప్రముఖ శ్రీరామ్ శర్మ మాట్లాడుతూ ఇతర దేశాలలో హిందువులపై పైశాచికంగా ఉన్మాది చర్యలకు పాల్పడడం హేయమన్నారు. బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడిని పెట్రోల్ పోసి తగలబెట్టడం దారుణమన్నారు. ఇటువంటి సంఘటనలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఇప్పటికైనా హిందువులంతా మేల్కొని ఐక్యంగా ఉంటూ ప్రజాస్వామ్యబద్ధంగానే ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్,బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు అగర్కార్ ఆకాష్,నాయకులు పోత్ రాజ్ నవీన్, రాము బర్మాడే,ప్రఫుల్, గేడం ప్రవీణ్, ఓం ప్రకాష్, తరుణ్, బాలాజీ,తదితరులు పాల్గొన్నారు

# బాల్కొండ నియోజకవర్గంలో కల్తీ కల్లు జోరు



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) డిసెంబర్ 27 నిజాంబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో కల్తీ కల్లు వ్యాపారం ముదు పువ్వులు ఆ ర ం కా య ల ం గా కొనసాగుతోంది,కల్తీ కళ్ళు తయారీలో " అల్ఫా జోలం " విపరీతంగా వాడుతు న్నారు, దీంతో ప్రతి రోజు కల్లు తాగే ప్రియులు రోజుకు రెండు నుంచి ఆరు కల్తీ కల్లును తాగుతున్నారు పైగా ఒక పూట కల్ల లేకుంటే నరాల బలహీన తతో మద్యం ప్రియులు నడవలేని స్థితిలో ఉంటున్నారని తెలు స్తోంది. ఆయా గ్రామాల్లోని కల్లు డిపోల్లో ఒక క్యాన్ ఒరిజినల్ కల్లుకు 1000 లీటర్ల కల్తీ కల్లును తయారీలో కుంకుడు కాయలు తోపాటు మత్తు కోసం " అల్ఫా జోలం " వాడుతున్నారు.ప్రతిరోజు కల్తీ కల్లు తయారు చేసే యజమానులు రోజుకు 25 నుండి 30 వేల రూపా యల ఆదాయం ఆదాయాన్ని సమకూర్చు కుంటున్నారని తెలుస్తుంది.

**నిద్దుర పోతున్న ఎక్సజ్ శాఖ**

బాల్కొండ నియోజక వర్గంలో మారక ద్రవ్యాలను కల్తీ కల్లును " అల్ఫా జోలం " తో పాటు గంజాయి ని "నిరోధించడానికి ఎక్సజ్ శాఖ ఉన్న మామూళ్ళ మత్తులో ఉన్నారని ఆరోపణలు ఉ న్నాయి.నియోజక వర్గంలోని భీంగల్ మండలంలో గంజాయి సాగు జరుగుతున్న ఎక్సజ్ శాఖ వారు పట్టించుకోవడం లేదనే ప్రజలు విమర్శిస్తున్నారు.

**బాల్కొండ లొ జాడ లేని ఎక్సజ్ శాఖ**

బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో 1997 వరకు మెడికల్ రాజా గౌడ్ ఇంట్లో ఉన్న ఎక్సైజ్ కార్యాలయం ఎక్కడఉందొ ఆచూకి దొరకడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాల్కొండ నుండి తరలి పోయిన ఎక్సైజ్ శాఖ కార్యాలయం తిరిగి బాల్కొండ కు కు రావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చిరుత దాడిలో లేక దూడ మృతి....

నిజాంసాగర్/ డిసెంబర్ 27( విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలో చిరుత పులి సంచరిస్తూ కలకలం రేపుతుంది. శుక్రవారం రాత్రి వడ్డేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న చెరువు ముందు తండాలో చిరుత సంచరించింది. తండాకు చెందిన లాల్ సింగ్ అనే రైతుకు చెందిన ఆవుల మంద పై చిరుత ఒక్కసారిగా దాడి చేసి ఓ దూడను హతమార్చింది. గత కొద్ది రోజులుగా చిరుత సంచరిస్తుందని తెలిసిన, అధికారులు కనీసం ప్రజలను అప్రమత్తం తాండా వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బాల్కొండలో జోర్దార్ గ జరిగిన అయ్యప్ప ఆలయంలో అన్నదానం

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి) డిసెంబర్ 27: "అలకొండ పురి రమ్య నగై:
నవబి రావృతా !
తత్రేషా తు మహాదేవా అయ్యప్పా ప్రతిష్ఠితా!!
( తొమ్మిది ఏదైనా నల్ల రాళ్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ,వల్లకొండ, ఏబాల్కొండ అనే గ్రామంలో అయ్యప్పా విగ్రహాన్ని శ్రీశ్రీశ్రీ మారితి జోషి ఆధ్వర్యంలో ప్రతిష్టించ బడినది)

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో తొమ్మిది నల్లరాతి కొండల మధ్య వెలసిన అయ్యాప్పా ఆలయంలో
ఈ ఆలయంలో 2018 ఏప్రిల్ నుండి ప్రతి నెల 5 వ తేదీన మొదటి భక్తులచేత అన్నదానం నడవడం విశేషం,శనివారం రోజు అయ్యప్ప పడిపూజ మహొత్సవ పూజలను శ్రీశ్రీ గణేష్ జ్యోషి ప్రసాద్ జోషి నిర్వ హించారు.ఈ పూజలో భూసం సత్యనారా యణ కుటుంబం నిర్వహించిన అనంతరం అన్న ప్రసాద వితరణ ను కూడా భూసం సత్యనారా యణ భూసం సంధ్యా,సతీష్ భూసం మానస,రాకేష్,భూసం శ్రీనివాస్ భాగ్య కుటుంబం వారు చేసారు.శనివారం రోజు జరిగిన పూజ కార్యక్రమం లొ నిర్మల్, జగిత్యాల, నిజామాబాదు నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.ఈ కార్యమాన్ని ఆలయ కమిటీకి చెందిన చౌకె కిషన్,మెడికల్ నరేందర్ మరియు అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు." నాది నాది యనుచు స్వార్ధబుద్ధి కలిగి...కోట్లు రూపాల్ కూడబెట్ట కోర్కెలణచి...కాసుయైనరాదు కాటికిన్ నీతోడు... నిశ్చయంబు గాను అయ్యప్పా " (నాది... నాది...అనీ స్వార్థంతో కోట్ల రూపాయలు కూడబెట్టు కుంటూ నా ఆస్తి నా వాళ్ళు... అనుకొంటూ



భ్రమలో ఉండే ఓ మనిషి ఉన్నా ప్పుడే కడుపు నిండా తినకుండా నీ కోరికలు అనుచు కొని,నీవు కూడా బెట్టు కున్న దనంలో ఒక్క రూపాయి కూడా నీ అంతిమ సమయంలో నీ వెంట రాదూ.. ఇది నిజమే కదా అయ్యప్పా. కనుక మానవ జన్మ నెత్తి ఎంత సంపాధించా వనేది కాదని శ్రీ నిమిషంబ దేవికి ఏం చేశావనేది ముఖ్యమని,అలాగే సమాజం నీకే%శీ% ఇచ్చిందని కాదు, సమాజా నికి నీవేం చేశావానేది ముఖ్యం మని ఆలయ సేవకులు చొకే కిషన్, మెడికల్ నరేందర్ ఈ సందర్భంగా భక్తులకు వివ రించారు.

కనపడటం లేదు

నేడు కలియుగా ప్రభావంతో శక్తి స్వరూపమైన స్త్రీలు హిందూ సంప్రదాయాలతో కనపడటం లేదని ఆలయ పూజారి శ్రీ శ్రీ గణేష్ జోషి అన్నారు.పూర్వం రోజుల్లో మన నారి మణులు నుదుటన గుండ్రటి ఆకారంలో కుంకుమ బొట్టు, కల్లకు కాటిక, తలలో పూలు, అంద మైన వాలు జడ, చేతులకు గాజులు,ఒళ్ళు నిండా చీర, జాకెట్,కాళ్లకు మట్టేలు, ఉండేదని నేడు మన శక్తి స్వరూపమైన స్త్రీలకు కనపడదం లేదని,ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

**ఆలయంలో ప్రవేశం లేదు**

నేటి స్త్రీలు నుదుటిన కని... కనిపించని చిన్న టికిల్ బొట్టు, పెదవులకు లిప్టిక్,తల వెంట్రు కలు విరబూసిన వెంట్రుకలు, ఒళ్ళు కనిపించే విధంగా రెడీ మేడ్ వస్త్రాలను ధరించి ఆలయాల్లోకి వస్తున్నారని ఇలాంటి వారికి మా అల్లకొండ, వల్ల కొండ ఏ బాల్కొండ లో కొలువై ఉన్న అయ్యాప్పా ఆలయంలో ప్రవేశం లేదని అల్లకొండ, (బాల్కొండ)శ్రీ శ్రీ గణేష్ జోషి తెల్పి చెప్పారు.

**ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న అయ్యప్పా ఆలయం వీర హనుమాన్ ఆలయాన్ని అనుకొనే ఉందని హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ %ఇ%– నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.పవిత్ర మైన అయ్యాప్పాను దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.

# వణికిస్తున్న చలి

**పడిపోతున్న ఉష్ణోగ్రతలు**

**ఇళ్ల నుంచి బయటికి రావాలంటే వణికిపోతున్న ప్రజలు**

టేకులపల్లి విజన్ ఆంధ్ర (డిసెంబర్ 27) : చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతోంది. మండలంలో చలి ప్రభావం తీవ్రరూపం దాల్చింది. గతవారం రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ మాసంలోనే చలి తీవ్రత ఇలా ఉంటే రాబోయే రోజుల్లో ఎలాఉ ంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చలి ప్రభావంతో ఉదయం లేవాలంటే ప్రజలు భయపడుతున్నారు. రాత్రి, పగలు ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే తక్కువగా నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. సాయంత్రం 6గంటల నుంచే చలి తీవ్రత ప్రారంభం కావడంతో పనుల నిమిత్తం పట్టణాలకు వచ్చిన ప్రజలు తొందరగా వారి ఇళ్లకు చేరుకొంటున్నారు. గత ఏడాది కంటే ఈసారి చలి తీవ్రత ఎక్కువగా ఉందని మండల వాసులు పేర్కొంటున్నారు. ఈ వారంలో మండలాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

**చలి తీవ్రత తట్టుకునేందుకు.**

చలి తీవ్రతను తట్టుకొనేందుకు ప్రజలు వెచ్చదనం ఇచ్చే బట్టలను కొనేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే మండలం లో పలురకాల ఉలన్ బెడ్ షీట్స్ అమ్మేందుకు దుకాణాలు ఏర్పాటు చేశారు. ప్రజలు ఉన్ని బెడ్ షీట్స్, స్వెట్టర్లు, క్లౌజ్లు, మాస్కు, మంకీ క్యాప్స్, శాలువాలు కొనేందుకు ఇప్పటికే ఆసక్తి చూపుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలకు వచ్చిన అమ్మక దారులు జిల్లా కేంద్రంలోని కొనుగోలు చేసి వెచ్చదనం ఇచ్చే ఉలన్ వస్త్రాలను విక్రయిస్తున్నారు. మరోవైపు చలికాలంలో జాగ్రత్తలు వహించకుంటే చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి..

చలి కాలంలో అస్తమా ఉన్నవారు నిత్యం వాడే మందులను అందుబాటులో ఉంచుకోవాలి. దుమ్ము దూళి పనులకు దూరంగా ఉ ండాలి. చల్లని గాలికి ఎక్కువగా తిరుగొద్దు. శ్వాస నాలాలు మూసుకోకుండా ముందుగా మందులు వాడాలి. చలి కాలంలో ద్విచక్రవాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పని సరిగా వినియోగించాలి. వెచ్చదనం కోసం స్వెట్టర్లు ధరించాలి. చలి కాలంలో గుండె జబ్బు ఉన్నవారు. ఆపరేషన్ చేయించుకొన్నవారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చలిలో ఎక్కువగా తిరగడం వల్ల రక్తనాళాలు సంకోచించి గుండె సమస్యలు వస్తాయి. బీపీ, షుగర్ ఉన్న వారుసైతం జాగ్రత్తలు పాటించాలి.

**పిల్లలపై ప్రత్యేక దృష్టి.**

చలి నుంచి రక్షణ కోసం పిల్లలకు స్వెట్టర్లు తొడుగాలి. వేడి నీటితో



స్నానం చేయించాలి. ప్రయాణాలు తగ్గించుకోవడం మంచిది. పిల్లలకు ఇచ్చే ఆహారంలో ఆకుకూరలు ఎక్కువగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. చలి కాలంలో శరీరానికి మాయిశ్చరైజర్లు ఉపయోగించడం మంచిది. మరో సమస్య పెదాలు పలిగి రక్తం కారడం తగ్గడానికి వ్యాజిలిన్ లాంటివి రాసుకోవాలి. ఉదయం సూర్యరశ్మి మంచిది.. ముఖ్యంగా మూడు నెలలలోపు పిల్లలకు వాతావరణం మార్పులతో జలుబు, దగ్గు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే పిల్లలకు చలికాలంలో జాగ్రత్తలతోపాటు వైద్యుల సూచనలు పాటించాలి. ఇంట్లో ఎప్పుడు తాజా ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిది. పెద్దలు తప్పకుండా స్వెట్టర్లు వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఉదయం పూట సూర్యుని కిరణాలు మన శరీరంపై పడేలా ఎండలో 30 నిమిషాలు కూర్చుంటే మంచిది.

---

# విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలి...

బోధన్, డిసెంబర్27 (విజన్ ఆంధ్ర) : విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపోందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శనివారం బోధన్ మండలంలోని సంగం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి విద్యా కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన బేస్‌లైన్, మిడ్‌లైన్ పరీక్షల్లో వచ్చిన మార్కుల వివరాలను పరిశీలించి,విద్యార్థుల అభ్యాస స్థాయిని రికార్డుల ఆధారంగా విశ్లేషించారు. విద్యార్థిని,విద్యార్థులను తెలుగు, ఆంగ్లంలో చదివించి అర్థం చేసుకునే సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించి విద్యార్థులు చూపిన ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ నాణ్యమైన బోధన



అందిస్తున్నారని, ఇదే విధంగా నిరంతరం కృషి చేస్తే విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని ప్రశంసించారు. అలాగే పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యా కార్యక్రమాలు, రికార్డుల నిర్వహణ విధానం పట్ల కూడా సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంస్కరణలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మినార్ పల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. రెండవ, మూడవ తరగతి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. చిన్న తరగతుల నుంచే అన్ని సామర్థ్యాలు సాధించేలా బోధన కొనసాగించాలని, ప్రతి విద్యార్థి చదవడం, వ్రాయడం, అర్థం చేసుకోవడంలో నైపుణ్యం సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో బోధన్ మండల విద్యాధికారి నాగయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

## వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి రండి

**మంత్రి ఉత్తమ్ కు ఆహ్వానం అందజేసిన**

**మట్టపల్లి దేవాలయ అనువంశిక ధర్మకర్తలు**

**చెన్నూరి మట్టపల్లి రావు విజయకుమార్**



హుజూర్ నగర్ డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు తేది:30-12-2025 వైకుంఠ ఏకాదశి మహోత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించబడును. ఇట్టి ఉత్సవములకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు క్యాడ్, పౌరసరఫరాల శాఖ వారిని దేవస్థాన అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్ కుమార్ మరియు దేవస్థాన అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, అద్దేపల్లి ఫణిభూషణ మంగాచార్యులు, మట్లపల్లి గ్రామ సర్పంచ్ రామిశెట్టి విజయశాంతి అప్పారావు లు హైద్రాబాద్ మంత్రి ఉత్తమ్ నివాసంలో స్వయంగా కలసి వారిని ఆహ్వానించినారు.

---

# కొడవటంచ కు ఆధ్యాత్మిక శోభ

**-అన్నదాన సత్రాలు- పూజారుల వసతి గృహం ప్రారంభం..**

**-ఆలయ నిర్మాణం పనుల పరిశీలన**

**-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జిఎస్సార్**



-రేగొండ, 27 డిసెంబర్ (విజన్ ఆంధ్ర) : కొన్ని వందల ఏళ్ల చరిత్ర కలిగిన కొడవటంచ శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం తో నియోజ్జవరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఎస్ డీ ఎఫ్ నిధులు రూ.90 లక్షలతో నూతనంగా నిర్మించిన పూజారుల వసతి గృహము మరియు అన్నదాన సత్రముల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై, శాస్త్రోక్తంగా ప్రారంభించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలేకాక సామాజిక సేవకు నిలయాలుగా ఉండాలని తెలిపారు. పూజారుల సౌకర్యార్థం వసతి గృహము ఏర్పాటు చేయడం అభినందనీయమని, అలాగే భక్తులకు అన్నదానం అందించే సత్రం ద్వారా సేవాభావం మరింత పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పూజారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సదుపాయాలు మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎన్ఎస్ఆర్ ,ఆలయ కమిటీ ఛైర్మన్ ముల్కనూరి బిక్షపతి,ఆలయ ఈవో మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుటోజు కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్,మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, పిఎసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు,గ్రామ సర్పంచ్ సావిటి మొగిలి,పంచాయతీ కార్యదర్శి అమూల్య,ఉప సర్పంచ్ బోగిరి రాజేష్,ఆలయ సిబ్బంది శ్రావణ్, సుదర్శన్, సుధాకర్,రవి,తదితరులు పాల్గొన్నారు..

# పశువులకు నట్టల నివారణ మందులు తప్పనిసరి



- సర్పంచ్ మంకల శ్రీశైలం.
- చేగూరు గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం.

నందిగామ:డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర న్యూస్): పశువులకు నట్టల నివారణ మందులు తప్పనిసరి అని ప్రతి ఒక్కరూ తమ పశువులకు నట్టల నివారణ మందులు వేపించాలని చేగూర్ సర్పంచ్ మంకల శ్రీశైలం అన్నారు.పశువైద్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో పశు వైద్యశాల వద్ద మూగజీవులకు నట్టల మందు పంపిణీ కార్యక్రమానికి స్థానిక గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ముఖ్యఅతిథిగా హాజరై పశువులకు నట్టల నివారణ మందు వేశారు.ఈ సందర్భంగా పశువైద్య అధికారులు మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం,ఎదుగుదల మరియు మెరుగైన పోషణ కోసం నులిపురుగుల నివారణ ఎంత ముఖ్యమో రైతులకు రైతలకు అవగాహన కల్పించారు.
కేవలం పశువైద్యశాలకే పరిమితం కాకుండా, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్వయంగా పశువుల కాపరుల వద్దకు వెళ్లి మందులు వేయడం గమనార్హం.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సునిల్ కుమార్,ఉప సర్పంచ్ ఆవుల శివశంకర్, మరియు గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు ఎండి ఖలీద్,గునుగుర్తి రాజశేఖర్, సోలిపేట శ్రీను,పబ్బె ప్రవీణ్,మల్లపురం ప్రకాశం,బైండ్ల వెంకటయ్య,పబ్బె భాస్కర్, ఎర్రోళ్ల ప్రవీణ్,ప్రభాకర్,రాయుడు,వంశీ తదితరులు పాల్గొన్నారు.



# గానుగుబండ గ్రామంలో నీటి ఎద్దడికి ముగింపు

**ఎస్సీ కాలనీలో నూతన బోరు ద్వారా తాగునీరు సరఫరా**

తుంగతుర్తి డిసెంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) గానుగుబండ గ్రామ పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ నీళ్లు అందక నీటి ఎద్దడి నెలకొనడంతో, సమస్యను గుర్తించిన సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్ ఆధ్వర్యంలో తక్షణ చర్యలు చేపట్టారు. అభివృద్ధి పనులలో భాగంగా ఎస్సీ కాలనీలో నూతన బోరు స్టార్టర్ పైపులు ఏర్పాటు చేసి, ఒక దళిత బిడ్డగా దళితులకు మొట్టమొదటిసారిగా తాగునీరు అందించారు.అదేవిధంగా గ్రామంలోని నల్లాల బావి మోటారు మరియు గుడిలో ఉన్న మోటారును రిపేర్ చేయించడంతో నీటి సరఫరా వ్యవస్థ మెరుగుపడింది. ఈ చర్యల ఫలితంగా గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను వారం లోపే పరిష్కరించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్‌తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సర్పంచ్ తీసుకున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ఉప సర్పంచ్**

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**



కారేపల్లి,డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) : అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలతోనే సాధ్యమని అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణిలు అన్నారు.శనివారం వైరా నియోజకవర్గ జూలూరుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పగడాల మంజుల ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సమక్షంలో సర్పంచ్ ప్రవీణ్,ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి లకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ఉప సర్పంచులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుటకు తన సహకారం ఎప్పటికీ ఉంటుందని,ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పార్టీ తమకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మాట ఇచ్చారని ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గుగులోతు లచ్చిరాం,భూక్య కస్నా,వాంకుడోత్ హర్ష,పాల్తియా శివాజీ,కుమ్మరి రాములు,వాంకుడోత్ చిన్న,పులసమ్ భద్రం, కుంజ వెంకటేశ్వర్లు,తోట మల్ల నాగప్రసాద్, కుమ్మరి వెంకటేశ్వర్లు,కన్నం శ్రీను,కుమ్మరి విష్ణు,గుగులోతు బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు చనిపోయాడన్న బాధతో తండ్రి మృతి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో విషాదం...



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం గాంధీనగర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది.డిసెంబర్ 20వ తేదీన గ్రామానికి చెందిన మంతెన వెంకటేశ్వరరావు హైదరాబాదులో బ్రతుకుదెరువు కోసం ఉద్యోగరీత్యా పాఠశాలలో బస్ డ్రైవర్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.పాఠశాలలో ఉన్న సమయంలోనే వెంకటేశ్వరరావుకి గుండెపోటు వచ్చి మృతి చెందాడు.దీంతో స్వగ్రామమైన గాంధీ నగర్ లో 21వ తేదీన వెంకటేశ్వరరావుకి అంత్యక్రియలను నిర్వహించారు. కొడుకు మృతి చెందాడు అన్న వార్త స్వగ్రామంలో ఉన్న తండ్రి చొక్కారావు కి గ్రామస్తులు తెలపడముతో మనస్థాపానికి గురైన చొక్కా రావు ఇంట్లో నుండి బయటికి వస్తున్న సమయంలో కాలు జారి కింద పడడంతో తొంటి ఎముక విరగడంతో కుటుంబ సభ్యులు ఆయనకు చికిత్సలు అందిస్తున్నారు. ఇదే సమయంలో కొడుకు చనిపోయాడని మనస్థాపనతో బాధకు లోనైన ఆయన చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు . కొడుకు మృతి చెంది వారం రోజులు గడవక ముందే తండ్రి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# చెరువులో మొసలిని పట్టుకునేది ఎప్పుడో

మర్పల్లి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని నర్సాపూర్ తాండా లోని చెరువులో మొసలి ఉండడంతో వివిధ మాధ్యమాల ద్వారా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందడంతో గత రెండు నెలల క్రితం ఫారెస్ట్ ఆఫీసర్ చెరువు ను పరిశీలించి మొసలి ఉందని నిర్ధారణ చేశారు. అనంతరం గ్రామస్తులకు రైతులకు పశువుల కాపరులకు చెరువు వద్దకు వెళ్లకూడదని త్వరలోనే ఉన్నత అధికారులకు నివేదిక అందించి మొసలిని పట్టుకునే విధంగా చర్యలు చేపడతామని అప్పటివరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసి వెళ్లిపోయారు. అధికారులు వచ్చి రెండు నెలల గడుస్తున్న ఇప్పటివరకు మొసలిని పట్టుకోకపోవడంతో పశువుల పెంపకం దారులు చెరువులు చేపలను పట్టేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. చెరువు ప్రాంగణంలోని పచ్చగా ఉండడంతో మేకలు పశువులు పెంపకం దారులు అటువైపే పశువులను మేత మేసేందుకు ఎక్కువగా తీసుకెళుతుంటారు అదేవిధంగా చెరువులో నీళ్లు తాగి ఎందుకు పశువులు వదులుతారు. చేపలను కూడా చెరువులో పెంచి విక్రయించే వారు ఉన్నారు మొసలితో ఎప్పుడు ఏ అపాయము కలుగుతోందని భయాందోళనలో ఉన్నప్పటికీ అధికారులు చలనం లేకుండా ఉన్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి చెరువులోని మొసలిని పట్టుకొని జూ పార్కు తరలించాలని గ్రామస్తులు పశువుల పెంపకం దారులు రైతులు కోరుతున్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దానికి ఫారెస్ట్ అధికారులే బాధ్యత వహించాలని రైతులు హెచ్చరిస్తున్నారు.

# పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రికి వినతిపత్రం అందజేత - గుండ్లమాచునూర్ సర్పంచ్ బేగరి శ్రీహరి**



నర్సాపూర్ 27డిసెంబర్ (విజన్ఆంధ్ర)నియోజకవర్గం లోని హత్నూర మండల్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ గుండ్ల మాచునూర్ సర్పంచ్ బేగరి శ్రీహరి శనివారం నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని హానర్ ల్యాబ్, ఎపిటోరియా యూనిట్ – 1, కోవాలెంట్ లేబరేటరీస్ పరిశ్రమలు ఉండగా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకుపోయారు.వర్షములు ఏర్పాటు చేసిన సమయంలో స్థానికులకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెప్పిన పరిశ్రమ యాజమాన్యాలు నేడు ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా ఉన్నత చదువులు చదివినప్పటికీ స్థానిక పరిశ్రమల్లో ఉపాధి దొరకక యువకులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వినతి పత్రంలో పేర్కొన్నారు.తమ గ్రామ పంచాయతీ పరిధిలోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమ యాజమాన్యాలకు సూచించాలని కోరారు.ఈ వినతి పత్రం అందజేతలో గ్రామస్తులు తదితరులు పాలుగొన్నారు

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత

## నిమాజీ సర్పంచ్ ఇందిర అశోక్



మర్పల్లి డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పట్లూర్ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ అన్నారు వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పరుశురాం, ఉప సర్పంచ్ షకీల్ గారితో కలిసి గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు ఈ క్రికెట్ టోర్నమెంట్ దీనా పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని పోటీలు రెండు రోజులు జరుగుతాయని ఆదివారం నాడు ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని అన్నారు మొదటి బహుమతిగా 10000/- రూపాయలు కప్పు రెండవ బహుమతిగా 5000/- రూపాయలు కప్పు ఇవ్వడం జరుగుతుందని బెస్ట్ ప్లేయర్ అవార్డ్స్ అందిస్తామని అన్నారు. గెలుపొందిన జట్లకు బహుమతులు ఇవ్వడానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్, పట్లూర్ సర్పంచ్ పరశురాం, ఇతర నాయకులు హాజరై విజేతలకు బహుమతులు అందజేస్తారన్నారు గ్రామీణ ప్రాంతంలో మంచి నైపుణ్యమున్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక పై స్థాయిలో ఆడ లేక పోతున్నారని గ్రామాల్లో ఇటువంటి టోర్నమెంటు నిర్వహించడం వల్ల క్రీడాకారుల నైపుణ్యం బయటికి వస్తుందని గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహిస్తే మరింత మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు యువకుల విజ్ఞప్తి మేరకు పట్లూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న శ్రీకాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు షఫీ మండల సోషల్ మీడియా కన్వీనర్ వికాస్ మాజీ ఎంపిటిసి రవి నాయకులు బాలేష్ రాజు రమేష్ వార్డ్ మెంబర్ జాన్ నర్సింలు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

## రాపోలు నవీన్ కుమార్....



నేరేడుచర్ల డిసెంబర్ 27విజన్ ఆంధ్ర: నేరేడుచర్ల బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారు. ఉక్కు పాదంతో అణిచివేస్తున్నారు జర్నలిస్ట్ లకు ధర్నా చేసే హక్కు లేదా, దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ. జర్నలిస్టులకు కేసీఆర్ 26,000 అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు అనే తేడా లేకుండా అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. మేము అధికారంలోకి వస్తే ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలాలను ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అక్రిడేషన్ కార్డులను 10 వేలకు తగ్గించడం దుర్మార్గం. బిఆర్ఎస్ పార్టీ పక్షాన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుంది అని మాట్లాడారు

# ఎర్రవల్లి ముంపు నివారణకు రౌండ్ టేబుల్ సమావేశం

## డిండి ఎత్తిపోతల పథకం తక్షణమే రద్దు చేయాలి: వక్తల డిమాండ్



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), డిసెంబర్ 27: ఎర్రవల్లి గ్రామం, ఎర్రవల్లి తండాను ముంపు నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వెంకట్ గౌడు అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాఘవాచారి మాట్లాడుతూ "ఎర్రవల్లి ప్రజల ఘోషను పాలకులే తీర్చాలి" అని అన్నారు. బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి ఎర్రవల్లి గ్రామం, తండాను ముంపు నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిండి ఎత్తిపోతల పథకాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ పథకం వల్ల పాలమూరు ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు బాలాజీ సింగ్, యద్మ సత్యం, సదానందం గౌడ్ మాట్లాడుతూ కరువు, పేదరికంతో అల్లాడుతున్న పాలమూరు రైతాంగానికి నల్గొండ జిల్లా ప్రజాప్రతినిధుల జలదోపిడి కంటశోకంగా మారిందన్నారు. పాలమూరు ప్రాంతానికి చెందిన నీటిని తరలించడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పాలమూరు జిల్లా పరిధిలోని 14 మంది ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రైతుల హక్కులు, నీటి వాటా కోసం గళం విప్పాలని, నల్గొండ జలదోపిడిని వ్యతిరేకిస్తూ పోరాటానికి ముందుకు రావాలని వక్తలు డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో ఎర్రవల్లి గ్రామానికి చెందిన సుమారు 200 మంది రైతులు, మహిళలు పాల్గొన్నారు. అలాగే కల్వకుర్తి బీజేపీ నాయకులు, జేపీసీ జంగయ్య, సాంబయ్య గౌడు, టీఆర్ఎస్ విజయ్ గౌడ్, ఏపీ మల్లయ్య, మార్చాల బాలయ్య, వెంకటయ్య, ఎర్రవల్లి ప్రకాష్, ఎర్రవల్లి శ్రీనివాస్, ఎర్రవల్లి నాగయ్య నాయక్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రుద్రంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎలిగేటి సూర్య కిరణ్



రుద్రంగి, డిసెంబర్ 26 (విజన్ ఆంధ్ర): రుద్రంగి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం రోజున ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎలిగేటి సూర్యకిరణ్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఎలిగేటి ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల గంగాధర్,కోశాధికారిగా పోగుల మోహన్, సలహాదారుడిగా తుమ్మనపల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఎలిగేటి సూర్య కిరణ్ మాట్లాడుతూ... పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నూతన మండలంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణంతో పాటు పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలల కోసం కృషి చేస్తామన్నారు.అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నంద్యాడపు అంజయ్య,బింగిశెట్టి వెంకటేష్, కుర్మచలం సత్యనారాయణ,సుడిగేపు పరుశురాం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి నగర్‌లో విద్యుత్ బస్తీబాట ప్రత్యేక డ్రైవ్

## బకాయిలు ఉన్న వినియోగదారుల కనెక్షన్లు కట్

## బిల్లు వచ్చిన 14 రోజుల్లో చెల్లించకపోతే నోటీసుల్లేకుండా డిస్‌కనెక్షన్‌: విద్యుత్ అధికారులు హెచ్చరిక




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): విద్యుత్ బకాయిల వసూలును మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బస్తీబాట కార్యక్రమాన్ని వారం లో మూడు రోజుల పాటు మంగళవారం, గురువారం, శనివారం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్‌పేయి నగర్‌లో ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టారు. ఈ డ్రైవ్‌లో డివిజనల్ ఇంజనీర్ (డీఈ), అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ (ఏడీఈ), అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), లైన్ ఇన్స్పెక్టర్, ఆర్టిజన్లు పాల్గొని బస్తీబాట నిర్వహించారు.

డ్రైవ్ సందర్భంగా విద్యుత్ బకాయిలు ఉన్న వినియోగదారుల వివరాలను పరిశీలించి, బిల్లులు చెల్లించని వారి విద్యుత్ కనెక్షన్లను కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ, ప్రతి నెల బిల్లు వచ్చిన తేదీ నుంచి 14 రోజుల్లోపు తప్పనిసరిగా బిల్లు చెల్లించాలని వినియోగదారులను కోరారు. నిర్ణీత గడువులో బిల్లు చెల్లించని పక్షంలో ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండానే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా కొనసాగాలంటే వినియోగదారులు సమయానికి బిల్లులు చెల్లించి శాఖకు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ బస్తీబాట కార్యక్రమం ద్వారా బకాయిల వసూళ్లు వేగవంతమవుతాయని, ప్రజల్లో అవగాహన పెరుగుతుందని వారు తెలిపారు.

# నాచారం సర్కిల్ ఏర్పాటుపై కార్పొరేటర్ కృతజ్ఞతలు



ఉప్పల్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): కొత్తగా ఏర్పాటు చేసిన నాచారం సర్కిల్ కు సంబంధించి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, పాత నాచారం వార్డు కార్యాలయం స్థానంలో కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో స్టిల్ట్ + మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఈ భవనాన్ని నాచారం సర్కిల్ కార్యాలయంగా వినియోగించుకోవాలని అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రధాన నేరాలు తగ్గింపు

=ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థతో నేరాల నియంత్రణ

=నూతన సంవత్సరంలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి

=రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.

గోదావరిఖని డిసెంబర్-27(విజన్ ఆంధ్ర) : రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శనివారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో వార్షిక నేర నియంత్రణపై పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... 2025 సంవత్సరంలో రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో హత్యలు, దోపిడీలు, ఇళ్లలో దొంగతనాలు, అత్యాచారాలు, అల్లర్లు, మోసాలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు 2024తో పోలిస్తే గణనీయంగా తగ్గాయని ఆయన తెలిపారు.

సమర్థవంతమైన ముందస్తు పోలీసింగ్, పటిష్టమైన నిఘా వ్యవస్థ, శాఖల మధ్య సమన్వయం ఇందుకు కారణమన్నారు.

అపహరణలు, సాధారణ దొంగతనాల్లో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, సీసీ కెమెరాలు, పెట్రోలింగ్, ఆకస్మిక తనిఖీలు, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ద్వారా నేరాల నియంత్రణ మరింత బలోపేతమైందన్నారు. దొంగిలించిన ఆస్తుల రికవరీ శాతం పెరగడంతో ప్రజల నష్టం తగ్గిందని తెలిపారు.

నూతన సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, రాత్రి పెట్రోలింగ్ పెంపు, మహిళల భద్రతకు షీటీమ్స్ బలోపేతం, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాలపై అవగాహన, గంజాయామత్తు పదార్థాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రజలు పోలీసులతో కలిసి పనిచేసినప్పుడే సురక్షిత సమాజం సాధ్యమవుతుందని, ఏ సమాచారం అయినా వెంటనే పోలీసులకు అందించాలని సీపీ పిలుపునిచ్చారు.



## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్

బాన్సువాడ డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర). తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం దేశాయిపేట్ గ్రామంలో గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ బనేకర్ జ్యోతి ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆత్మగౌరవంగా జీవించే విధంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళల ఆర్థిక, సామాజిక, అభివఅద్ధి కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు అన్ని రంగంలో పాల్గొనే విధంగా ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోనేకర్ ప్రకాష్, ఉప సర్పంచ్ పండరి గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గీత, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఉప సర్పంచ్‌లకు సన్మానం

### ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్



మల్హర్ డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర : మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులను, ,ఉప సర్పంచులను, వార్డు సభ్యులను శనివారం ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ దండు రమేష్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రుద్రారం సర్పంచ్ చంద్రగిరి సంపత్, ఉప సర్పంచ్ బడితల కుమారస్వామి, వార్డు సభ్యులు చంద్రగిరి అశోక్, బాసిక అశోక్, గాదె గట్టయ్య, మోత్కూరి మహేష్, సంధ్య రాణి, జాడి సమ్మయ్య, అనసూర్య, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, వల్లెంకుంట ఉప సర్పంచ్ కట్కం నరేష్ స్వప్నలను శాలువాల తో సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బడితల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో ఘనంగా విజయోత్సవ ర్యాలీ

మల్హర్, డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర :మండలంలోని కొయ్యూరు గ్రామంలో శనివారం రోజు ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ లాకావత్ సవేందర్, 2వ వార్డు సభ్యులు ఎడ్ల మధుసూదన్,4వవార్డు సభ్యులు లాకావత్ లక్ష్మి తిరుపతి, 5వ వార్డు సభ్యులు కొలకాని రవళి ప్రశాంత్, 6వ వార్డు పంతకాని శశివర్ధన్ లు విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొయ్యూరు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు అని తెలిపారు.



## వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా భూపెల్లి జ్యోతి నియామకం

గోదావరిఖని డిసెంబర్-27(విజన్ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా భూపెల్లి జ్యోతి నియామకం. కమాన్ పూర్ ఆది వరహాస్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ , పెద్దపల్లి జిల్లా కమన్ పూర్ మండలం ,దాసరి పల్లె ప్రాంతానికి చెందిన భూపెల్లి జ్యోతిని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి. ఎస్. ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ నియమించారు. తనను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించినందుకు గాను, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ కు, పలు జిల్లాల అధ్యక్షులకు ఆర్గనైజర్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని. జ్యోతి తెలిపారు. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు వెళుతూ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుకు వెళుతూ సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. భూపెల్లి జ్యోతి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు శుభాకాంక్షలు తెలిపారు. కమాన్ పూర్ ఆది వరహాస్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ , పెద్దపల్లి జిల్లా కమన్ పూర్ మండలం ,దాసరి పల్లె ప్రాంతానికి చెందిన భూపెల్లి జ్యోతిని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి. ఎస్. ఎస్.ఎస్) పెద్దపల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ నియమించారు.



తనను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించి నందుకు గాను, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్, సురభి శ్రీధర్ కు, పలు జిల్లాల అధ్యక్షులకు ఆర్గనైజర్లకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని. జ్యోతి తెలిపారు. సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు వెళుతూ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమాల్లో ముందుకు వెళుతూ సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. భూపెల్లి జ్యోతి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మఅతుల కుటుంబాలకు అండగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ

### ఎంపీ కి మఅతుల కుటుంబాల కృతజ్ఞతలు

మల్హర్, డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర : మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన మంథని గణేష్ అనే యువకుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మఅతి చెందారు. అలాగే కొండంపేట గ్రామానికి చెందిన శనిగరం రాఘవ అనే యువకుడు సైతం ఇటీవల మఅతి చెందగ విషయం తెలుసుకున్న పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించి ఒక్కో కుటుంబానికి రూ 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని శనివారం రోజున తన ఇంచార్జిలతో బాధిత కుటుంబాలకు అందజేశారు. ఎల్లవేళల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కష్ట కాలంలో అండగా నిలిచిన పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ కు మఅతుల కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ ఇంచార్జి మదాసు విజయ్, పిట్టల రవి, మాల మహానాడు సంఘం నాయకులు ఎడ్ల అరుణ్, జక్కుల రమేష్, గడ్డం ముత్తయ్య, వేల్పుల పోచయ్య, వేల్పుల మల్లయ్య, నారా రాజేష్, గడ్డం సమ్మయ్య, మారపాక వినయ్, ఎడ్ల సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ వేముల శ్రీశైలం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## తానూర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గా జాధవ్ సుగంధ మాధవరావు పటేల్



తానూర్, డిసెంబరు 27 (విజన్ ఆంధ్ర): భైంసాలోని ఒక ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో తానూర్ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, సంఘం అధ్యక్షులు గా జాధవ్ సుగంధ మాధవరావు పటేల్, ఉపాధ్యక్షుడిగా జాధవ్ ధన్ సింగ్, సెక్రటరీగా మంగల్కర్ తానాబాయి, జనరల్ సెక్రటరీగా ఇరేష్ ఎన్నికయ్యారు,

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జాధవ్ సుగంధ మాధవరావు పటేల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు, సర్పంచుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ, ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు,

ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు ఏరియా జి.యం మెరిట్ స్కాలర్షిప్ అందచేత..

ఇల్లందు, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా జి.ఎం. కార్యాలయంలో ఈ శనివారం నాడు మెరిట్ స్కాలర్షిప్ ను జాగృతి పవ, తండ్రి వి.కిషన్, డి.వై మేనేజర్, కోయగూడెంకి ఏరియా జి.యం. వి.కృష్ణయ్య చేతుల మీదిగా ఇవ్వడం జరిగినది. ఈ సందర్భముగా జి.యం మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా మెరిట్ స్కాలర్షిప్ అందిచే బాగంగా ఇల్లందు లోని భుక్య నాగేశ్వర్ రావు కుమారుడు జాగృతి పవ ఏ ఐ ఐ ఎం ఎస్ లోని ఎం బి బి ఎస్ మొదటి సంవత్సరం చదువుతున్న కు ఈ స్కాలర్షిప్ అందించడం జరిగినది . ఈకార్యక్రమంలో డి.జి.యం.పర్సనల్ అజ్మీర తుకారాం, డిజియం ఐ ఈ డి ప్రభాకర్ రావు, క్లార్క్ జి.రవి మరియు ఉద్యోగులు పాల్గొన్నారు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అన్నారు.

# వట్టిపల్లిలో పేదలకు న్యాయం చేయాలి

## - బీఎస్పీ ఇన్చార్జి పృథ్వీరాజ్



తెలకపల్లి, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) మండలంలోని వట్టిపల్లి గ్రామంలో బాధితులకు న్యాయం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ జోనల్ ఇన్చార్జి బండి పఱధ్వీరాజ్ డిమాండ్ చేశారు శనివారం గ్రామంలో బాధితులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు గ్రామానికి చెందిన ఒక వ్యక్తి గతంలో భూములు ప్లాట్లు అమ్మి పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించాడు చట్టపరంగా అమ్మిన ప్లాట్లను భూములను రిజిస్ట్రేషన్ చేయాలని డిమాండ్ చేశాడు లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించాడు ఈ కార్యక్రమంలో వట్టి పల్లి బాధితులు బిఎస్పి మండల అధ్యక్షులు బాలనాగులు బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారం వార్డు సభ్యునికి సన్మానం

## నాయి బ్రాహ్మణ ముద్దుబిడ్డ బమ్మకంటి మధు

## తెలంగాణ నాయి బ్రాహ్మణ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయీ



మల్హర్, డిసెంబర్ 27 విజన్ ఆంధ్ర :మండలంలోని మల్లారం గ్రామ ఒకటవ వార్డు సభ్యునిగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బమ్మకంటి మధు ను శనివారం తెలంగాణ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయగిరి సమ్మయ్య నాయీ ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఒకటో వార్డు సభ్యులుగా ఆదరించి గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు విజయగిరి రాజు నాయీ, ప్రదాన కార్యదర్శి అడ్డూరి తిరుపతి నాయీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని నిరసన

## బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 27 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో గాంధీ చౌక్ వద్ద బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇబ్బందులు దఅష్టిలో పెట్టుకొని సోనియా గాంధీ గారు మన్మోహన్ సింగ్ నాయకత్వంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సమస్యలు తో సతమతమవుతున్న ఉపాధి ఇబ్బంది దఅశ్య ఈ పథకాన్ని తీసుకొచ్చిందని,ఎన్నికల ఎజెండాలో అర్బన్ ప్రాంతాల్లో ఉ పాధి హామీ తీసుకొస్తామని చెప్పి చివరకు ఉపాధి హామీ పథకానికి నిర్వీర్యం చేస్తుందన్నారు.మహాత్మా గాంధీ పేరును అవమానపరిచే విధంగా ఉపాధి హామీ పథకం లో ఆయన పేరును తొలగించి విబి రామ్ జీ పేరును తీసుకొచ్చిందని,ఇప్పటికే నెహ్రూ, ఇందిరా గాంధీ ,మహాత్మా గాంధీ ల పేర్లు లేకుండా చేయాలని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా గాంధీ ఫోటోలు పెట్టుకొని ఉపాధి కార్యక్రమాలు చేస్తూ బిల్లుపై నిరసనలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి శివయ్య,ఎండీ హసన్, చిత్తారి రవీందర్ బంక చందు, అయితశ్రీధర్, బూరుగు కిష్టస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దళ్ సింగ్,లక్కినేని సురేందర్లను అభినందించిన కేటీఆర్

టేకులపల్లి విజన్ ఆంధ్ర (డిసెంబర్ 27) :టేకులపల్లి మండలం లో ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్లో చేరిన ఇల్లందు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్యా దళ్ సింగ్ నాయక్, టేకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) మాజీ చైర్మన్ లక్కినేని సురేందర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అభినందించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన కేటీఆర్ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పరిచయం చేయగా, ఈ సందర్భంగా దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్లు కేటీఆర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన స్వామివారి శాలువ, లడ్డు ప్రసాదాన్ని కేటీఆర్కు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, దళ్ సింగ్ నాయక్, లక్కినేని సురేందర్ల బీఆర్ఎస్లో చేరిక పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని అన్నారు. ఇల్లందు నియోజకవర్గంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ను ఇల్లందు నియోజకవర్గంలో తిరుగులేని రాజకీయ శక్తిగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, బీఆర్ఎస్ జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్ని వేధించడం సరికాదు

పెన్ పహాడ్, డిసెంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) దళిత సర్పంచిని వేధించడం సరి కాదని దళిత సంఘాలు పేర్కొన్నాయి. మండల పరిధిలోని దోస పహాడ్ గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ వలపట్ల సైదమ్మ లింగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో వివిధ దళిత సంఘాలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ వలపట్ల సైదమ్మ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి దోస పహాడ్ గ్రామంలో లిఫ్ట్ ఇరిగేషన్ సర్పంచులు నిర్వహిస్తూ ఉండేవారు. 2023లో సర్పంచుల కాలం ముగిసిన తర్వాత అధికార పార్టీకి చెందిన వ్యక్తి నడిపించేవారు అని ఆరోపించారు. 2025 సర్పంచుల ప్రమాణ స్వీకరణ ముగిసిన తరువాత ప్రజల కోరిక మేరకు లిఫ్ట్ ఇరిగేషన్ బాధ్యతలు సర్పంచ్ అయిన వలపట్ల సైదమ్మ లింగయ్య అను నేను దళిత సర్పంచ్ అయినది జీర్ణించుకోలేక గ్రామంలోని కొందరు వ్యక్తులు ఉద్దేశ్య పూర్వకంగా స్థానిక ఎస్సైని మాపై ఉసిగొలిపి కక్ష సాధింపులు



సాగిస్తున్నారు అని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంబాబు, మేకల శ్రీనివాసు, గోగుల సోములు, కొండేటి రాములు, చెన్ను ప్రభాకర్ రెడ్డి, పర్వతం నాగయ్య, గ్రామ శాఖ జగన్, రాజు, శ్రీను, నాగయ్య, డీబీఎస్యూ జిల్లా ఇన్చార్జ్ దాసరి శ్రీను పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు సంపూర్ణ వసతులు కల్పించాలి : జేఏసీ తీర్మానం

ఉప్పల్, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన ప్రసార మాధ్యమాల్లో పనిచేసే జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఉచిత విద్య, వైద్యం, కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్, 60 ఏళ్లు దాటిన వారికి పెన్షన్, ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్క్లబ్లో శనివారం జరిగిన రౌండ్టేబుల్ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా 48 జర్నలిస్టు సంఘాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో సుమారు 40 వేల మంది జర్నలిస్టులతో మహా జాతర నిర్వహించాలని, ఆ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించాలని నిర్ణయించారు. అక్రెడిటేషన్



పేరుతో సోషల్ మీడియాను నియంత్రించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, జీఓ 252లోని లోపాలను వెంటనే సరిచేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. అనంతరం జేఏసీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, కోఆర్డినేటర్లను నియమిస్తూ కమిటీ ఏర్పాటు చేశారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ..

సూర్యాపేట డిసెంబర్ 27:(విజన్ ఆంధ్ర) :సూర్యాపేట జిల్లా కేంద్రంలో శనివారం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామియే శరణం అయ్యప్ప.. శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది.ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం, అల్పాహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ, అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఎల్లూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, గురు స్వామి గొట్టేముక్కల శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన చైర్మన్ సంకుర శెట్టి చంద్రశేఖర్, క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, భూపతి శ్రీనివాస్, జటంగి రవి, మనసాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా నాయకులు మోటాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో మోటాం శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల ఎల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఎడ్ల యాదగిరి, బత్తుల సూర్యనారాయణ, జక్కుల రాజయ్య, మచ్చ మొగిలి, కన్నెబోయిన కృష్ణయ్య, రమణ రెడ్డి, ఎడ్ల శ్రీను, గన్నెగోని రమేష్, మహ్మద్ యాకూబ్, గౌస్ , అన్వర్, మచ్చ రమేష్, ఈర్ల కనకరాజు, సంగి నర్సయ్య, రాములు, యూత్ అధ్యక్షుడు ఎడ్ల కర్ణాల శ్రీనివాస్ ఉన్నారు.

# జర్నలిస్టులందరికీ ఒకే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి..

## ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధమైన జీవో 252 ని సవరించాలి..



సూర్యాపేట డిసెంబర్ 27:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు ముగిసిన 2 సంవత్సరాల తరవాత నూతన నిబంధనల పేరిట తీసుకొచ్చిన జీవో 252 జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా రూపకల్పన చేశారని టియుడబ్ల్యుజె(హెచ్- 143)జిల్లా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్ విమర్శించారు. జర్నలిస్టుల అక్రిడేషన్ కోసం తీసుకొచ్చిన నూతన జీవో 252 ని వ్యతిరేకిస్తూ శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు అన్యాయం చేసే విధంగా ఈ జీవోని తీసుకురావడాన్ని టియుడబ్ల్యుజె(హెచ్- 143) తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.గతంలో డెస్క్ జర్నలిస్టులు,సాధారణ జర్నలిస్టులకు అందరికి ఒకే విధంగా ఉన్న అక్రిడిటేషన్ కార్డుల స్థానంలో తాజాగా డెస్క్ జర్నలిస్టులకు మీడియా కార్డు, సాధారణ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు పేరిట జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగా నూతన జీవో ఉందన్నారు.ఏ కార్డుతో ఏ ప్రయోజనం ఉంటుందో స్పష్టత ఇవ్వక పోవడం,గతంలో ఉన్న సంఖ్య కంటే తక్కువగా తాజా జీవో ద్వారా అక్రిడిటేషన్ కార్డులను కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు అయోమయంగా ఉన్న జీవోని 252 ని జర్నలిస్టులకు ప్రయోజనకరంగా ఉండేలా తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు.అనంతరం కార్యాలయ ఏవోకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, హరి కిషన్,బజ్జ ఎడ్వర్డ్,చల్లా చంద్ర శేఖర్, ఊటుకూరి రవీందర్,రాపర్తి మహేష్,పెద్దింటి శ్యాంసుందర్ రెడ్డి,గుణగంటి సురేష్, అమరగాని నాగేందర్,వల్దాస్ ప్రవీణ్,ఫణీంద్ర,సైదిరెడ్డి, చారి,యాకయ్య,పురుషోత్తం,అయినాల శ్రీనివాస్,మామిడి శ్రవణ్, వీరన్న నాయక్,సతీష్, మామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకి దుప్పట్ల పంపిణీ



స్టేషన్ ఘన్ పూర్, డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం ఇప్పగూడెంలో తేరోజ్ (సతీష్ కళామందిర్) ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది, సుమారు 50 మందికి వఋద్ధులకి దుప్పట్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మందపురం రాణి అనిల్, ఉప సర్పంచ్ లింగన్న బోయిన రాజు, మాజీ సర్పంచ్ కత్తుల కట్టయ్య, వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగన్న బోయిన శ్రీనివాస్, ఆరుట్ల సందీప్, కృష్ణమూర్తి కారోబార్ శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విఠల్ రెడ్డి కూతురి మఋతి పట్ల ఎమ్మెల్యే రామారావు పటేల్ సంతాపం



భైంసా, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర): ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి గారి కుమార్తె సులోచన అకాల మరణం పట్ల ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, చిన్న వయసులోనే ఆమె మరణించడం అత్యంత బాధాకరమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు, విఠల్ రెడ్డి కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు, ఈ విషాదం కారణంగా ఆదివారం జరగాల్సిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.

# అధైర్య పడవద్దు అందరికీ పదవులు వస్తాయి..

**అన్ని మండలాల నుంచి కాంగ్రెస్ జిల్లా కమిటీ కూర్పు..**

**బిఆర్ఎస్ లో కమిటీలు లేకుండానే గులాంగిరి..**

**ఆ ముగ్గురిని మించిన తిమింగలం సూర్యాపేటలో జగదీష్ రెడ్డి..**

**పిసిసి పరిశీలకులు బిజ్జి చత్రు రావు,మానాల మోహన్ రెడ్డి..**

**వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్..**

**డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య..**

సూర్యాపేట డిసెంబర్ 27:(విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటుపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు వస్తాయని అన్ని మండలాల నుంచి డిసిసి కార్యవర్గ ఎన్నిక కూర్పు చేస్తున్నామని పీసీసీ పరిశీలకులు బిజ్జి చత్రురావు,మానాల మోహన్ రెడ్డి లు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం(రెడ్ హౌస్) లో ఏర్పాటు చేసిన డిసిసి నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడారు. జనవరి ఒకటో తేదీ వరకు జిల్లా కమిటీ పూర్తి అవుతుందని పదవులు రానివారు సహకరించి కార్యవర్గానికి బాసటగా నిలవాలన్నారు.అందరి సహకారంతోనే సూర్యాపేట జిల్లాలో అత్యధిక గ్రామపంచాయతీ స్థానాలను గెలుపొందామని ఈ విజయంలో గెలుపొందిన వారి కంటే గెలుపుకు కృషిచేసిన వారికే ధన్యవాదాలు తెలుపుతామన్నారు. నియోజకవర్గంలో రెండు ఉపాధ్యక్షులు, నాలుగు జనరల్ సెక్రటరీలు, మండలానికో సెక్రెటరీ నియమించి డిసిసి కమిటీని పూర్తి చేస్తామన్నారు.గ్రామస్థాయిలో నేతలను బలోపేతం చేసే దిశగా అన్ని మండలాలకు అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీ కమిటీలు వేయకుండా కార్యకర్తలతో గులాంగిరి చేయించుకుందన్నారు. మన పార్టీకి అన్ని



రకాల కార్యవర్గాలు ఉన్నాయని ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ ప్రజల్లోకి వెళుతుందన్నారు. నూతన కార్యవర్గం అందరిని కలుపుకొని పనిచేస్తూ రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలి అన్నారు. పదవులు రాలేదని బాధపడవద్దని కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఎలాంటి అవకాశాలు వస్తాయో ఎవరు చెప్పలేరని అన్నారు.అన్ని వర్గాలకు ప్రాధాన్యత కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు 20 శాతం పదవులు కేటాయించనున్నట్లు తెలిపారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబ సభ్యులతో కుటుంబ పాలన కొనసాగించాడన్నారు.లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డారని సయానా ఆయన కుమార్తె చెప్పిందని తెలిపారు. కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావులే కాకుండా వారి కుటుంబ సభ్యుడిగా ఉండే మరో తిమింగలం సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి అన్నారు.పదేండ్లలో జరిగిన అవినీతిలో జగదీష్ రెడ్డికి కూడా భాగం ఉందని సామాన్య వ్యక్తిగా ఉన్న జగదీష్ రెడ్డికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రతి కార్యకర్త విజయమని పదవులు రాని వారు అధైర్య పడకుండా శక్తి వంచన లేకుండా పనిచేసే పార్టీ పటిష్టతను పెంపొందించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా పట్నం అవినాష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



- జనం మెచ్చిన నాయకుడు
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి హాజరు

షాబాద్, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) : షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు షాబాద్ లో వేలాది కార్యకర్తల మధ్యలో ఘనంగా జరిగాయి.నాయకులు కార్యకర్తలు అవినాష్ రెడ్డి తో కేకులు కట్ చేయించి,కేకలు ఇచ్చి,పువ్వుల మాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎంఎల్ఏ పట్నం నరేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు కొంపల్లి అనంతరెడ్డి పాల్గొని మాజీ జడ్పీటీసీ నీ ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో దర్శన్న గారి వెంకట్ రెడ్డి,వీసీ మహేందర్ రెడ్డి,చల్లా శేఖర్ రెడ్డి,దారెడ్డి వెంకట్ రెడ్డి,పెద్దొళ్ళు ప్రభాకర్,షాబాద్ పార్టీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, మాజీ అధ్యక్షుడు నక్క శ్రీనివాస్ గౌడ్, జడల రాజేందర్ గౌడ్ నరసింహారెడ్డి పొన్న,

సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పాల్గన్నారు.షాబాద్, చేవెళ్ల, శంకర్పల్లి, మొయినాబాద్, షాద్ నగర్, పరిగి నాయకులు పాల్గన్నారు.

# జాతర సమీపిస్తున్నా సౌకర్యాలు శూన్యం



విజన్ ఆంధ్ర : భీమదేవరపల్లి మండలం లోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి విచ్చేస్తున్న భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కనీస మరుగుదొడ్ల సౌకర్యాలు లేక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి వచ్చి వెళ్లే భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు సన్మానం

## ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం - మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్



అందోల్ /మెదక్ డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం టి.లింగంపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మాజీ మండల అధ్యక్షులు వినోద్ కుమార్ శాలువాలతో సన్మానించారు.ప్రతి ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజం అని పార్టీ కార్యకర్తలకు తెలిపారు. మళ్ళీ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు బలపరిచి గెలుపుకోసం పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుమంత వినోద్ కుమార్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు సంతోష్ రావు,మాజీ గ్రామ కో ఆప్షన్ షాదుల్, ఉపాధ్యక్షులు మారుతీ, కార్యదర్శి బస్వరాజ్,నాయకులు జ్యోతి లింగం, జహిర్ పటేల్,మోది,బస్వరాజ్,వీరన్న,బీరప్ప,మచ్చారి రాజు,శ్రీనివాస్,బెగరి దాస్,ఖాజా పటేల్ ,ప్రకాష్,అమృత్,యోహాన్, సామెల్,షాదుల్, రమేష్,బుజోళ్ల బస్వరాజ్,రమేష్,నరేందర్, నాగరాజు, రాములు, రాజు, అవుటి బస్వరాజ్, ప్రవీణ్,సంగమేష్,బిఆర్ఎస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు వాటర్ ఫిల్టర్ వితరణ చేసిన మాజీ సైనికుడు రాములు, మాణిక్యమ్మ



అలంపూర్ డిసెంబర్ 27 (విజన్ ఆంధ్ర) : ఇటిక్యాల మండల కేంద్రంలోని ప్రైమర్ స్కూల్ విద్యార్థులకు మాజీ సైనికుడు మై రాముదు, భార్య మాణిక్యమ్మ వాటర్ ఫిల్టర్ బహుకరించడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ సైనికుడు మైరాముడు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కు హైస్కూల్ కు పుష్టికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. కానీ పసిపిల్లలకు నీటి వసతి కల్పించడం లేదు. దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వాటర్ ఫిల్టర్ బహుకరించడం జరిగినది. 2009వ సంవత్సరంలో కూడా ప్రైమరీ స్కూల్ కు, హై స్కూల్ కు మధ్యాహ్నం భోజనం చేయడానికి 100 ప్లేట్లు, 100 గ్లాసులు బహుకరించడం జరిగినది. భవిష్యత్తులో విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నా వంతు సహాయం అందిస్తూనే ఉంటానని తెలిపారు. ఇటిక్యాల సర్పంచ్ జీవంధర్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు దృష్టిలో పెట్టుకొని వారి భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్ది దిందాలని కోరుతూ స్కూల్ కు ఎలాంటి ఇబ్బందులు ఉన్న నన్ను సంప్రదించాలని కోరినారు. ఈ సందర్భంలో నూతనంగా ఎన్నుకున్న గ్రామ పాలకవర్గాన్ని శాలువలతో, పూలమాలలతో ఉపాధ్యాయ బృందం సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల ఎంఈఓ గోవిందు, హై స్కూల్ హెడ్మాస్టర్ పాగుంట, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, డీలర్ యుగంధర్ రెడ్డి, రంజిత్ రావ్, గిరిధర్ సాగర్, కిరణ్ సాగర్ తులసి నాయుడు, మాజీ సర్పంచ్ కురువ రాముడు, వార్డు మెంబర్లు, బి ఆర్ ఎస్ యూత్ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వారు, గ్రామ ప్రజలు మొదలగువారు పాలుపంచుకున్నారు.

# కథలు పిల్లల మనసులకు చక్కని మెడిసన్

## లయన్ డా. జి. మహేంద్రకుమార్ రెడ్డి

### లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ - 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్

విజన్ ఆంధ్ర (27) హైదరాబాద్ కథలు పిల్లల మనసులకు చక్కని మెడిసిన్ లాంటివని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320ఎ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా జి.మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు, యన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న 38వ హైదరాబాద్ బుక్ ఫెస్టివల్లో భాగంగా శనివారం అనిశెట్టి రజిత వేదికపై నిర్వహించిన పిల్లలు కథలు సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కథలు సృజనాత్మకతకు మూలం అని పిల్లల జీవితంలో ఇవి అత్యంత ప్రభావితం చేస్తాయన్నారు, ఈరోజుల్లో పిల్లలు చదువులో పోటీ, కుటుంబ ఒత్తిళ్లు, డిజిటల్ స్క్రీన్ల ప్రభావం వల్ల మానసికంగా అలసి పోతున్నారని, అలాంటి సమయంలో కథలు పిల్లలకు ఒక సురక్షిత ఆశ్రయం లాంటివని చెప్పారు, కథలు పిల్లల మనసును శాంతింప జేస్తాయి, భయాలను తగ్గిస్తాయి, భావోద్వేగాలను వ్యక్తపరచే శక్తిని ఇస్తాయి అని అన్నారు, కథలు కేవలం వినోదం మాత్రమే కాదని, అవి పిల్లల వ్యక్తిత్వ వికాసానికి మూల స్తంభాలని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు పిలుపు తల్లిదండ్రులు పిల్లలకు ఖరీదైన గాడ్జెట్లు ఇవ్వక పోయినా పరవాలే కానీ, ఒక మంచి కథా పుస్తకం



ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు కథలను కూడా తరగతుల్లో భాగం చేయాలి అని పిలుపునిచ్చారు, డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ. కథల ద్వారా పిల్లలు తమ భావాలను అర్థం చేసుకోవడం నేర్చు కుంటారన్నారు. సమస్యలను ఎదుర్కొనే ధైర్యం పెరుగుతుందని ఆమె స్పష్టం చేశారు, ఒక పిల్లాడు మంచి కథ చదువుతే, అతడి ఊహాశక్తి విస్తరిస్తుందన్నారు, ఆ ఊహాశక్తే రేపటి రచయితను, శాస్త్రవేత్తను, నాయకుడిని తయారు చేస్తుందని కథలు పిల్లలలో ప్రశ్నించే తత్వాన్ని, కొత్తగా ఆలోచించే శక్తిని పెంచుతాయి అని అన్నారు, తెలంగాణ బాలోత్సవం ప్రత్యేక ఆకర్షణ,

ఈ సదస్సు అనంతరం తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు. నిర్వహించిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను మంత్ర ముగ్ధులను చేశాయి, డా.హిప్నో పద్మా కమలాకర్ రాసిన పాటలతో ప్రభుత్వ వసతి గృహంలో నివసిస్తున్న ప్రత్యేక అవసరాలున్న బాలికలు ప్రదర్శించిన పాటలు, నృత్యాలు ఆత్మ విశ్వాసానికి ప్రతిభకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచాయి, వారి ప్రదర్శనలు చూసిన ప్రేక్షకులు నిలబడి చప్పట్లు కొట్టడం విశేషం, మరుపురాని వేడుకగా నిలిచిన రోజు పుస్తకాలు, కథలు, పిల్లల మానసిక ఆరోగ్యం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత అన్న అంశాలు ఒకే వేదికపై మేళవించిన ఈ కార్యక్రమం 38వ హైదరాబాద్ బుక్ ఫెస్టివల్ చరిత్రలో ఒక మరుపురాని రోజుగా నిలిచింది, ఈ సదస్సు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే ప్రతి ఒక్కరికి ఒక ఆలోచనను, ఒక దిశను చూపించిన కార్యక్రమంగా ప్రశంసలు అందుకుంది, ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు యాకుబ్, బాల్ రెడ్డి, తెలంగాణ బాలోత్సవం సుజాత, సోమయ్య, మమత, చౌక్కాపు వెంకట రమణ, యోగాగురు సరోజని రామారావు, జి.కృష్ణవేణీ, జయశ్రీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## శ్రీ స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కి రూ.1,00,232/- విరాళం



కాణిపాకం, డిశంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం – 1,00,232/- రూపాయలు, దాత హేమ స్వరూప్, వారి కుటుంబ సభ్యులు, చిత్తూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సిఫిఓ నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే



కాణిపాకం, డిశంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న కమలాపురం నియోజకవర్గ శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని, అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

### -మండల పశువైద్యాధికారి పాండేయాన్

అందోల్ /సంగారెడ్డి (విజన్ ఆంధ్ర) డిసెంబర్ 27: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మేకలు,గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని మండల పశువె వైద్యాధికారి పి.జి.ఎస్ పాండేయాన్ అన్నారు మండలం లోని ఔరంగనగర్ కర్చల్ పిప్పడుపల్లి గ్రామంలో కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా 1689 జీవాలకు ఉచితంగా నట్టాల నివారణ మందులను వేశారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వి ఏ ఎస్ డా"పాండేయాన్, సుకేష్ పాల్ ఎల్ఎస్ఎ , దేవిదాస్ వి ఏ,ఘని ఓ.ఎస్ , అలీమ్ వి.ఎల్.ఓ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నాం

## - మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

అందోల్ /సంగారెడ్డి డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్యం అన్నారు. జర్నలిస్ట్ లు ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తున్నారు, ఉక్కు పాదంతో అణిచివేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టు ధర్నా చేసే హక్కు లేదా..? దరఖాస్తు ఇచ్చే హక్కు లేదా..? ఇదేనా మీరు ఇస్తానన్న ఏడవ గ్యారంటీ అని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు కేసీఆర్ 26,000 వేల అక్రిడేషన్ కార్డులు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులకు అనే తేడా లేకుండా అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కేసీఆర్ అని తెలిపారు. మేము అధికారంలోకి వస్తే ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలాలను ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రిడేషన్ కార్డులను 10 వేలకు తగ్గించడం చాలా దుర్మార్గం అని బిఆర్ఎస్ పార్టీ పక్షాన దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం.



జర్నలిస్టుల పోరాటానికి బిఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని అన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ ఎస్ పార్టీ తరపున జర్నలిస్టుల అండగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం తెలిపారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 మందికి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ. 1,80,000 జరిమానా విధింపు

చిత్తూరు, డిశంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) : జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ ఆధ్వర్యంలో, చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 18 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వీరిని ఈ రోజు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా, గౌరవ న్యాయమూర్తి కుమారి ఉమా దేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.1,80,000 జరిమానా విధించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడవడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపినప్పుడు మోటారు వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం: – మొదటి సారి నేరం చేస్తే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు. –రెండవసారి నేరం చేస్తే రూ.15,000 జరిమానా లేదా 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా రెండూ విధించబడవచ్చు. కాబట్టి వాహన దారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు



మరియు రహదారి నిబంధనలను పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ కోరారు.

# బేల పోలీస్ స్టేషన్ను పరిశీలించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**స్టేషన్ పరిసరాలను, రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ.**

**సాయంత్రం సమయాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలి.**

**సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచన.**

బేల , డిసెంబర్ 27,(విజన్ ఆంధ్ర ) మహారాష్ట్ర సరిహద్దుతో అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వార్షిక తనిఖీలలో భాగంగా శనివారం బేల పోలీస్ స్టేషన్ ను ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి పరిశీలించడం జరిగింది. మొదటగా సిబ్బంది పరేడ్ను పరిశీలించి క్రమశిక్షణతో విధులు నిర్వహణ చేపట్టాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్, వర్టికల్స్, స్టేషన్ రికార్డ్ పరిశీలించి



ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలన్నారు. కేసుల దర్యాప్తును పూర్తి చేసి బాధితులకు సరైన సమయంలో న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. మహారాష్ట్ర తో సరిహద్దుతో ఉన్నందున అక్రమంగా రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని సాయంత్రం సమయాలలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనత్ సీఐ జి శ్రావణ్, బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



చిత్తూరు, డిశంబర్ 27 ( విజన్ ఆంధ్ర ) : తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షులుగా నియమింపబడిన షణ్ముఖ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర నాయుడు, వైస్ చైర్మన్ నరిగిన్న సుధాకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ వి రంజిత్ రెడ్డి, ఆర్. లోకనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతపూర్ నూతన సర్పంచ్ ను సన్మానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



గుడిహత్నూర్,డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా గుడి హత్నూర్ మండలంలోని శాంతపూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన సాబ్లే పత్తు సింగ్, ఉప సర్పంచ్ రవి కరాడ్ లను శని వారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సన్మానించారు ఈ కార్యక్రమంలో సూరజ్ మహారాజ్, ధనరాజ్, సాబ్లే రంగారావు, ప్రతాప్ నాయక్, దశరత్, మాధవ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు

### పార్టీలో ప్రతి కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుంది

**౧జిల్లా కార్యవర్గ విస్తరణ కార్యక్రమంలో పాల్గొన్న**

**౧పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ డీసీసీ అధ్యక్షులు ఆత్రం సుగుణ ఎమ్మెల్సీ దండే విఠల్**

కాగజ్ నగర్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 27: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ విస్తరణ సమావేశంలో భాగంగా నేడు కగజ్ నగర్ పట్టణకేంద్రంలోని ఎమ్మెల్సీ నివాసంలో జరిగిన సిర్పూర్ నియోజక వర్గ స్థాయి ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆసిఫాబాద్ జిల్లా అబ్జర్వర్ రియాజ్, డిసిసి అధ్యక్షులు ఆత్రం సుగుణ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు నుండి జిల్లా కార్యవర్గంలో ఉండే పదవులకు దరఖాస్తులు,అభ్యర్థులను స్వీకరించారు ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పార్టీలో ప్రతి కష్టపడ్డ కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందని పార్టీని కాదని పక్కతో పట్టిన నాయకులకు తీవ్ర పరిణామాలు తీసుకుంటామని హెచ్చరించారు పార్టీలో చిన్న చూపు పెద్ద చూపు అనేది ఉండదని ఐక్య మద్దతుతోనే అందరం కలిసి ఒక తాటిపై నడిచి పార్టీ సంస్థాగతను అభివృద్ధి పరచాలని ఈ సందర్భంగా సూచించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిషేధిత చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు

**హుస్నాబాద్ లో పలు దుకాణాలలో తనిఖీలు**

**హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి**



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర డిసెంబర్ 27 : సంక్రాంతి పండుగ వేళ నిషేధిత చైనా మాంజా విక్రయాలపై సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీసు యంత్రాంగం నిఘా తీవ్రం చేసింది. ఈ సందర్భంగా శనివారం పట్టణ కేంద్రంలోని పలు జనరల్ స్టోర్స్, బుక్ స్టాల్స్‌లో స్థానిక ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.ఎమ్.విజయ్ కుమార్ ఆదేశాల మేరకు పండుగ సీజన్‌లో అక్రమ విక్రయాలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి చైనా మాంజాలను విక్రయించే దుకాణదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే పలు అనుమానిత దుకాణాలకు నోటీసులు జారీ చేశామని వెల్లడించారు. చైనా మాంజా వల్ల కలిగే నష్టాలపై ఎస్సై ప్రజలకు అవగాహన కల్పించారు. నైలాన్ మరియు సింథటిక్ దారాలతో తయారయ్యే ఈ మాంజా వల్ల మనుషులతో పాటు పక్షులు, జంతువులకు తీవ్ర ప్రాణాపాయం పొంచి ఉందన్నారు. ఇది పర్యావరణానికి కూడా ఎంతో హానికరమని,ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల మెడకు ఈ దారం చుట్టుకుని గతంలో అనేక ప్రాణాంతక ప్రమాదాలు జరిగాయని వివరించారు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పిల్లలు, పెద్దలు పర్యావరణహితమైన సాధారణ నూలు దారాలనే వాడాలని, నిషేధిత మాంజాలకు దూరంగా ఉండి సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో చైనా మాంజా పై ఆకస్మిక తనిఖీలు.

**నిషేధిత చైనా మాంజా విక్రయించిన జైలు తప్పదు**

**రెండు రోజుల్లో వన్ టౌన్ పరిధిలో నలుగురిపై, 4 కేసులు నమోదు**

**శుక్రవారం కేసులో కూరగాయల శ్రీనివాస్ అరెస్ట్.**

**రూ 21,800/- విలువగల 32 చరకాల చైనా మాంజా స్వాధీనం**

**వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 27,,( విజన్ ఆంధ్ర) శుక్రవారం, శనివారం పట్టణం లోని చైనా మాంజ అమ్ముతున్న దుకాణాలపై ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగింది. పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది, ఇది చట్టవిరుద్ధమని, ఈ చైనా మాంజా నియంత్రణ కై ప్రతిరోజు ప్రత్యేక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగానే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శుక్రవారం అశోక్ రోడ్డు ప్రాంతంలో తనిఖీల నిర్వహించగా,

1?? శ్రీ లక్ష్మీ షాప్ వద్ద కూరగాయల శ్రీనివాస్(అరెస్టు) వద్ద 15,800 విలువ గల 18 చైనా మాంజా చేరకాలను,

2?? బ్రైవర్ వంశీకృష్ణ (33) %o/శీ% స్వామి, వద్ద రూ 1200 విలువగల 8 చైనా మాంజాలను.

3?? గుండవేని శ్రీకాంత్ వద్ద ఎనిమిది వందల విలువచేసే ఒక చైనా మాంజాను స్వాధీనం చేసుకొని,

శనివారం జరిగిన తనిఖీలలో

4?? జాదే రాజు %o/శీ% నాగోరావు, గాంధీ చౌక్ నందు గల మిలాన్ జనరల్ స్టోర్ నందు నాలుగు వేలు విలువ చేసి 5 చైనా మాంజ చేరకాలను అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది.

నలుగురిపై ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 4 కేసులను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే డైల్ హండ్రెడ్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎస్సై నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## సమ్మక్క- సారక్క ఆశీర్వాదం బోథ్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి : ఆడే గజేందర్

బోథ్, డిసెంబర్ 27, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవడంపై బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమ్మక్క-సారక్కలకు మొక్కు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీకి ఈ ఘన విజయం దక్కిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రంగా ఉన్న బోథ్ మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఆనందకరమన్నారు.

సమ్మక్క%-%సారక్క దేవతల ఆశీస్సులతో బోథ్ నియోజకవర్గం నిరంతరం అభివృద్ధి చెందాలని, ప్రజలకు మరింత సేవ చేయడానికి పార్టీ కట్టుబడి ఉందని ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఈ విజయం పార్టీ కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా ఉండి, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.







ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి వరంగల్ జిల్లా

ఆదివారం, డిసెంబర్ 28 - 2025



దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకే ..

# కృత్రిమ అవయవాల పంపిణీ



- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ - ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

2లో

మామునూర్ విమానాశ్రయ విస్తరణకు

# భూసేకరణ పూర్తి..



-ఏయిర్‌పోర్టు కోసం ఏఐకి భూములు అప్పగింత

-223 ఎకరాల ప్రైవేటు భూమిని సేకరించిన రెవెన్యూ శాఖ

-ఏఐఐకి హైదరాబాద్ జీఎం బీవీ రావు బృందానికి అప్పగించిన అధికారులు

-త్వరలో ఏయిర్‌పోర్టు పనులు ప్రారంభమయ్యే అవకాశం

3లో

మానుకోటలో..

# గులాబి సునామి

3లో



- నూతనంగా ఎన్నికైన సర్పంచుల అభినందన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

# దివ్యాంగుల్లో ఆత్మస్థర్యాన్ని పెంపొందించేందుకే కృత్రిమ అవయవాల పంపిణీ

రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

ఉచిత కృత్రిమ కాళ్ల పంపిణీ శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

ఆలయ ఫౌండేషన్, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో కృత్రిమ అవయవాల శిబిరం ఏర్పాటు....

సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సేవాభావాన్ని ప్రశంసించిన మంత్రి....



**వరంగల్ జిల్లా ప్రతినిధి.డిసెంబర్27(విజన్ ఆంధ్ర):** దివ్యాంగుల్లో ఆత్మస్థర్యాన్ని పెంపొందించడానికి కృత్రిమ అవయవాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ తెలిపారు.ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి సహకారంతో వరంగల్ జిల్లా పరిధి కొత్తవాడ లోని పద్మశాలి వెల్ఫేర్ ట్రస్ట్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహించిన ఉచిత కృత్రిమ కాళ్ళ పంపిణీ శిబిరాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మంత్రి ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాళ్లు చేతులు లేని దివ్యాంగుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, నిర్వాహకులు సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి సేవలను మంత్రి ప్రశంసించారు, సొంత ఊరిలో ఆసుపత్రి నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని, విద్యా వికాసం కోసం, యువతి యువకులకు ఉపాధి కొరకు ఆలయ ఫౌండేషన్ వారు సేవలు అందిస్తున్నారని , ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ముంపుకు గురైన ప్రాంతాలలో నిత్యవసర సరుకులను అందించారని, గత 12 సంవత్సరాల కాలం నుండి ట్రస్టు ద్వారా ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారని అన్నారు. సేవే మార్గంగా ముందుకు పోతున్న క్రమంలో మహావీర్ సొసైటీ వారు భాగస్వాములు కావడం మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కలచి వేస్తాయని, వారికి ప్రభుత్వం ఆసుపత్రుల్లో కృత్రిమ అవయవాలు అందిస్తారని, అవి అధిక బరువు తో కూడుకొని ఉంటాయని, వాటిని వినియోగించుకోవడం దివ్యాంగులకు కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడుతుందని, ఈ ట్రస్ట్ ద్వారా అందించే పరికరాలు నాణ్యతతో పాటు తక్కువ బరువుతో దివ్యాంగులు వినియోగించుకునే విధంగా ఉపయుక్తం గా ఉన్నాయని అన్నారు. కృత్రిమ పరికరాలు ఆమర్చుకున్న దివ్యాంగుల కు ఏమైనా సమస్యలు తలెత్తితే వారి సౌకర్యార్థం ప్రతి బుధవారం ఐదుగురు అవసరార్డులను హైదరాబాద్ లోని మహావీర్ సొసైటీ కి తీసుకువెళ్ళి చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ లో క్యాంప్ ఏర్పాటు చేసి కృత్రిమ పరికరాలు అందించడం ఆనందంగా ఉందని, నగరంలో రెండు రోజుల పాటు శిబిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగకుండా శిబిరం నిర్వహించడం ముదావహం అని ఆలయ ఫౌండేషన్ ద్వారా విద్యా వైద్యం తో పాటు అనేక సేవా సామాజిక కార్యక్రమాలను చేయడం సంతోషం గా ఉందని ఒక ఐ ఏ ఎస్ అధికారి తన స్వంత రాష్ట్రం లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అని అన్నారు. సీనియర్ ఐ ఏ ఎస్ నరహరి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించిన మంత్రి , వరంగల్ జిల్లా అధికార యంత్రాంగం, కలెక్టర్, బల్దియా మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలిపిన ఆయన తన తండ్రి మరణం అనంతరం సాంప్రదాయం ప్రకారం కర్మ కార్యక్రమాలు నిర్వహించడం భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీ అని ఏ కార్యం చేయాలన్న డబ్బే ప్రధానం అని భావించిన క్రమం లో ఈ సంస్థను నడిపిస్తున్న తన మిత్రులు, కుటుంబసభ్యులు, మహావీర్ ట్రస్ట్ వారి సహకారంతో మొదటిసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో మూడు ప్రాంతాల్లో కృత్రిమ అవయవాల క్యాంపు ను తన మిత్రుడి ప్రథమ వర్ధంతి సందర్భం గా నిర్వహించడం జరిగిందని, అప్పుడు 400 మందికి మహావీర్ సంస్థ ఆధ్వర్యం లో సంస్థ సెక్రెటరీ సహకారం ప్రతి ఆరు నెలలకు ఒకసారి తెలంగాణ జిల్లాల్లో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు.

కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ అనంత శక్తుల సమ్మోహన కేంద్రాలు ఆలయాలు అని అలాంటి ఆలయాల ద్వారా ప్రశాంతత శక్తి వస్తుందని, ఈ ఫౌండేషన్ స్థాపకుల జీవితాలను మార్చడానికి దోహదం చేస్తాయని జన్మ తహ, ప్రమాదం లో అవయవాలను కోల్పోయినపుడు మానసిక ఒత్తిడి కలుగుతుందని ఇలాంటి యాంత్రీకరించిన పరికరాలు ఎక్కువ ధరకు లభించే క్రమం లో వాటిని ఏర్పాటు చేసుకోలేని తరుణం లో ఇలాంటి ఎన్ జీ ఓ ద్వారా మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తోపాటు కార్పొరేటర్లు ఆడెపు స్వప్న బసవరాజు కుమారస్వామి, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, ట్రస్టు సీఈఓ రమేష్ బాబు, భగవాన్ మహావీర్ వికలాంగుల సహాయ సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# మామునూరు విమానాశ్రయ విస్తరణకు భూసేకరణ పూర్తి

ఎయిర్ పోర్ట్ కోసం ఏఏఐకి భూముల అప్పగింత

223 ఎకరాల ప్రైవేటు భూమి సేకరించిన రెవెన్యూశాఖ

ఏఏఐ హైదరాబాద్ జీఎం బీవీ రావు బృందానికి అప్పగించిన అధికారులు

త్వరలో ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం

**వరంగల్ జిల్లా ప్రతినిధి.డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :**వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జనరల్ మేనేజర్ బీవీ రావు బృందం శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కు చేరుకుంది. విమానాశ్రయ విస్తరణ కోసం సేకరించిన 223 ఎకరాల ప్రైవేటు పట్టా భూమిని రెవెన్యూ అధికారులు ఈ బృందానికి అధికారికంగా అందజేశారు. కొంతకాలంగా సాగుతున్న భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం తుది దశకు చేరుకుంది. విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులు ప్రస్తుతం జెట్స్పీడ్లో జరుగుతున్నాయి. గతంలోనే ఎయిర్పోర్ట్ అథారిటీ వద్ద 696.14 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. రన్ వే విస్తరణ కోసం నక్కలపల్లి, గాడిపల్లి, గుంటూరుపల్లి తదితర గ్రామాల్లో మరో 253 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇందులో 30 ఎకరాల ప్రభుత్వ భూమి పోగా మిగిలిన 223 ఎకరాల ప్రైవేట్ భూమిని సేకరించే ప్రక్రియను అధికారులు విజయవంతంగా పూర్తి చేశారు.వేగంగా పరిహారం చెల్లింపు ప్రక్రియభూసేకరణలో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లింపు ప్రక్రియ కూడా వేగవంతంగా సాగుతోంది. ఇప్పటివరకు 180 ఎకరాల వ్యవసాయ భూమి, 13 ఎకరాల వ్యవసాయేతర భూమికి సంబంధించి సు మారు రూ.220 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చే శారు. మరో రూ.40 కోట్లు చెల్లించేందుకు సిద్ధంగా ఉంచారు. కోర్టు వివాదాల్లో ఉన్న 15 ఎకరాలకు సంబంధించిన నిధులను జిల్లా కోర్టులో డిపాజిట్ చేశారు. సాదాబైనామా భూముల వివరాలను సైతం క్షేత్రస్థాయిలో పరిశీలించి క్లియరెన్స్ ఇస్తున్నారు. వివిధ విభాగాల అధికారుల సమన్వయంతో భూమి సరిహద్దుల స్థిరీకరణ పనులు సాగుతున్నాయి.చిన్న సమస్యల పరిష్కరణపట్టా పాస్ పుస్తకాలు లేకపోవడం, సర్వే నంబర్ల తప్పుల వంటి చిన్నా చితకా సమస్యలు ఉన్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం వాటిని పరిష్కరిస్తోంది. భూమిని స్వాధీనం చేసుకున్న వెంటనే



నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు ఎయిర్పోర్ట్ అథారిటీ సన్నాహాలు చేస్తోంది. మరో రెండేళ్ల కాలంలోనే మామునూరు నుంచి విమాన సేవలు అందు వబాటులోకి వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ పారిశ్రా మిక, పర్యాటక రంగాల అభివృద్ధికి ఈ విమానా శ్రయం కీలకంగా మారనుంది. భూసేకరణ ప్రక్రియ దాదాపు పూర్తి కావడంతో విమానాశ్రయ కల సాకా రమయ్యే రోజులు దగ్గరపడ్డాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ ప్రాజెక్టును త్వరితగ తిన పూర్తి చేయాలని యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది.

## మానుకోటలో గులాబి సునామీ

### నూతనంగా ఎన్నికైన సర్పంచుల అభినందన కార్యక్రమంలో

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

**వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్27(విజన్ ఆంధ్ర)** :మానుకోటకు గులాబీ సునామీ వచ్చిందని, బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు సభకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.కొత్తగా ఎన్నికైన సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డ్ సభ్యుల సన్మానసభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిసి అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావడం జరిగిందన్నారు.ఈ సన్మానసభకు హాజరయ్యేందుకు ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ నుంచి పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కే.టీ.రామారావు తదితర ప్రముఖులతో కలిసి విచ్చేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర, తొర్రూరులలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మహబూబాబాద్ శివార్లలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావుల ఆధ్వర్యాన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేటీఆర్ కు ఘన స్వాగతం పలికారు.సభాస్థలి వద్ద గులాబీ కండువాలు ధరించిన వేలాది మంది పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, కేరింతలు కొడుతూ అపూర్వ స్వాగతం చెప్పారు.మాజీ ఎంపీ మాలోతు కవిత అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, గులాబీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే రానున్న అన్ని ఎన్నికల్లోనూ కూడా బీఆర్ఎస్ విజయఢంకా మోగించడం ఖాయంగా కనిపిస్తున్నదన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిన్న మీటింగ్ పెట్టి మాట్లాడితేనే ముఖ్యమంత్రి,మంత్రులంతా భయపడిపోయి వరుసగా ప్రెస్ మీట్లు పెట్టారని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కేసీఆర్ మార్గదర్శనంలో మంత్రిగా కేటీఆర్ హైదరాబాద్ ను అమెరికాలోని నగరాలకు ధీటుగా అభివృద్ధి చేశారన్నారు.తన



ప్రతిభాపాటవాలతో ప్రజలందరి అభిమానాన్ని చూరగొన్న కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని ఎంపీ రవిచంద్ర కొనియాడారు. ఢిల్లీలో వాతావరణ కాలుష్యం ప్రమాద స్థాయికి చేరిందని,అక్కడ రెండు రోజులు ఉంటే రోగాల బారినపడ్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్న మాటలను ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.దేశంలోని ఇతర అన్ని నగరాల కంటే హైదరాబాద్ వాతావరణం బాగుంటుందని,నివాసయోగ్యమైనదని ఎంపీ వద్దిరాజు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పట్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని,ఛీదరించుకుంటున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బీసీలకిచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చలేదని ఆయన మండిపడ్డారు. ఇక ముందు జరిగే ఎన్నికలన్నీ కూడా పార్టీ గుర్తుతోనే జరుగుతాయని,అందరూ కూడా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఎంపీ రవిచంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు,మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,రెడ్యానాయక్,సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, హరిప్రియ నాయక్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులను కేటీఆర్ తదితర ప్రముఖులు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఇన్నర్ రింగ్ రహదారి అభివృద్ధి పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష




**వరంగల్,జిల్లా ప్రతినిధి.డిసెంబర్27 (విజన్ ఆంధ్ర):** జిల్లా కలెక్టర్ చాంబర్లో శనివారం ఇన్నర్ రింగ్ రోడ్ అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో భాగంగా ఖిలా వరంగల్, ఉర్స్, ఎనుమాముల, గొర్రెకుంట ప్రాంతాల మీదుగా నిర్మాణంలో ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టు కారణంగా భూమి కోల్పోయిన భూ నిర్వాసితులకు నష్టపరిహారం త్వరితగతిన చెల్లించేలా చర్యలు చేపట్టాలని రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు సంబంధిత అధికారులను ఆదేశించారు.భూ సేకరణ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా, నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఇన్నర్ రింగ్ రోడ్ పూర్తి కావడం ద్వారా నగర ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు సమగ్ర నగరాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సుమా, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో విశ్వ ప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ ఆపరేటర్ విధులకు ఆటంకం ముగ్గురిపై కేసు నమోదు

**పర్వతగిరి డిసెంబర్27(విజన్ ఆంధ్ర):** ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా, సబ్ స్టేషన్ ఆవరణలోకి అక్రమంగా ప్రవేశించి దౌర్జన్యం చేసిన ముగ్గురు వ్యక్తులపై పర్వతగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పర్వతగిరి సబ్ స్టేషన్లో ఆపరేటర్గా పనిచేస్తున్న కన్నెబోయిన యాకయ్య (33) ఈ నెల 26న సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో తాను విధుల్లో ఉండగా.. అదే గ్రామానికి చెందిన మాడుగుల రాజు, చింతపట్ల చిన్న సోమేశ్వరరావు, చింతపట్ల పెద్ద సోమేశ్వరరావు అనే వ్యక్తులు అనుమతి లేకుండా సబ్ స్టేషన్లోకి ప్రవేశించారు. నిబంధనలకు విరుద్ధంగా సబ్ స్టేషన్ కాంపౌండ్ వాల్ కట్టకుండా అడ్డుకున్నారని, దీనిపై ప్రశ్నించినందుకు తనను అసభ్య పదజాలంతో దూషిస్తూ విధులకు ఆటంకం కలిగించారని యాకయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి దరఖాస్తు మేరకు పర్వతగిరి పోలీసులు నిందితులు ముగ్గురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ



**పర్వతగిరి, డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) :**పర్వతగిరి మండలం, నారాయణపురం గ్రామంలో శనివారం పశు వుల వైద్యాధికారి డాక్టర్ రాజు ఆధ్వర్యంలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ మూడు జంపా నాయక్, ఉప సర్పంచ్ కందికట్ల ఉమా స్కైలాబ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది జెవివో అమరావతి, గోపాల మిత్రులు భైరబోయిన లక్ష్మణ్, యుతాటికాయల ఉపేందర్, కుమార్, వెంకటేశ్వర్లు, వార్డ్ మెంబర్స్, గొర్రెల, మేకల యజమానులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు బలోపేతానికి కృషి చేయాలి

**ఖిలావరంగల్.డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :**వరంగల్ జిల్లా



కేంద్రంలోని ఏకశిలా సమైక్య అధ్యక్షురాలు సమీనా అధ్య క్షతన సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా సుజాత పాల్గొన్నారు. అనంతరం మహిళా సంఘాల గురించి మాట్లాడుతూ మహిళా సం ఘాలు బలోపేతం చేసుకోవాలన్నారు. సమైక్య కార్యదర్శి చీ లావణ్య కోశాధికారి అసరా జబీన్ ఉపాధ్యక్షురాలు షమీం సహాయ కార్యదర్శి వీ వినోద ముఖ్య సలహాదారు అంబటి మీనా ఆరోగ్య మిత్ర ఫర్జానా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పర్వతగిరి తహసీల్దార్, ఎంపీడీఓ లను కలిసిన నూతన సర్పంచ్





**పర్వతగిరి ,డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) :**వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొంది ప్రమాణస్వీకారం చేసిన నూతన సర్పంచ్ అధికారులను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామ నూతన సర్పంచ్ దంపతులు డెక్క సునీత - కుమారస్వామి శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయలో టీ. వెంకటస్వామి, ఎంపీడీఓ కార్యాలంలో మాలోత్ శంకర్ నాయక్, ఏపిఓ సుశీల్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ ఆయా అధికారులను కలుస్తూ పరిచయాలను పెంచుకుంటూ సమస్యల సాధనకు సహకారం అందించాలని నూతన సర్పంచ్ సునీత-కుమారస్వామి కోరారు ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, దాడి సదానందం, రవికుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట వంద పడకల ఆసుపత్రికి స్థల సేకరణపై కసరత్తు

**వర్ధన్నపేట,డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :**వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఈ మేరకు శనివారం వరదన్నపేట సాధన సమితి సభ్యులు స్థానిక తహసీల్దార్ విజయ సాగర్ను ఆయన కార్యాలయంలో కలిసి చర్చించారు.ఆసుపత్రి నిర్మాణానికి పట్టణానికి అందుబాటులో ఉండేలా, రోగులకు రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండే అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని సాధన సమితి సభ్యులు కోరారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన స్థలాన్ని ఎంపిక చేయాలని, దీనివల్ల ఆసుపత్రిలో పార్కింగ్, గ్రీనరీ వంటి



వసతులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని సూచించారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత సాధ్యం

## కేంద్ర ఖాధి చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం

**వర్ధన్నపేట.డిసెంబర్27(విజన్ ఆంధ్ర)** వరంగల్ జిల్లా కేంద్రంలోని వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామం ఆకేరు ఒడ్డునగల శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయంలోకేంద్ర ఖాది మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం- సంగీత దంపతుల ఆధ్వర్యంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. స్వామియే శరణం అయ్యప్ప... శరణం శరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామ స్మరణ, శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామివారి పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రఘునందన్ గురుస్వామి, కృపాకర్ రాజు గురు స్వామి గార్ల అయ్యప్ప భజన మండలి ఆధ్వర్యంలో ఈగ మల్లేశం కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి వారి ప్రతిమకు పంచామృతాలతో ప్రత్యేక





అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భజన కీర్తనలు, ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అయ్యప్ప స్వామి జయ జయ నాదాల నడుమ ఆలయ ప్రాంగణం సందడిగా మారింది.అనంతరం ఈగ మల్లేశం వారి తనయుడు స్వాములతో కలిసి పేటతుల్లి ఆడారు.ఈ సందర్భంగా గురు స్వాములు, పడిపూజ కార్యక్రమానికి సహకరించిన స్వాములను సన్మానించారు.అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# మళ్లీ యూరియా కష్టాలు

## ఫర్టిలైజర్ బుకింగ్ యాప్తో ఇబ్బందులు


## చలిలో క్యూలు కడుతున్న రైతులు



**వరంగల్,టౌన్ డిసెంబర్ 27(విజన్ ఆంధ్ర) :**ఎరు వుల కష్టాలు తీరడం లేదు. యాప్ వచ్చినా యూరియా కష్టాలు షరామామూలు అన్న ట్లుగా సాగుతున్నాయి. గజగజలాడించే చలిలో రైతులు క్యూలో చెప్పులు, కర్రలు పెట్టి పడిగాపులు పడుతున్నారు. పలు గ్రా మాల్లో రైతులు ప్రభుత్వ తీరుపై మండిపడు తున్నారు. యూరియా ఇప్పించండని వేడు కుంటున్నారు. వానకాలంలో యూరియా కోసం గంటల తరబడి క్యూలోనే ఉన్న అన్న దాతలకు 'ఫర్టిలైజర్ బుకింగ్ యాప్' తో చిక్కుల్లోకి నెట్టింది. రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరు వుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ అందుబాటులోకి తెచ్చింది.ఈ యాప్ను ప్రారంభించిన తొలి రోజునే పనిచేయకపోవడం గమనా ర్హం. దీంతో రైతులకు యాసంగిలో కష్టాలు తప్పే లా లేవనే వాదనలు వినిపిస్తున్నాయి. అసలే అంతంత మాత్రం చదువులతో సేద్యం చేసుకుంటున్న రైతన్నకు మొబైల్ యాప్ ద్వారా ఎరువులను బుక్ చేసుకోవాలంటే కత్తి మీద సాములాంటిదేనని పేర్కొంటు న్నారు. గతంలో ఇచ్చినట్లే ఎరువులను పాత పద్ధతిలోనే ఇవ్వాలని రైతులు కోరుతున్నా రు. ఫోన్ల గురించి మాకు తెలియదు. మేము ఇప్పటికీ చిన్న ఫోన్లనే వాడుతున్నం. ఎప్పు డు, ఎలా బుక్ చేసుకోవాలో మాకు తెలియ దు. వానాకాలంలో ఇచ్చినట్లు గోదాంలో పైసలు కట్టి మిగతా తీసుకపోయినట్లు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.సాంకేతిక పరిజ్ఞానం పెరుగు తున్నప్పటికీ చాలా మంది రైతుల వద్ద ఆండ్రా యిడ్ ఫోన్లు లేవు. ఇప్పటికీ కీ ప్యాడ్ ఫోన్లనే ఉపయోగిస్తున్నారు. ఒకవేళ ఆండ్రాయిడ్ ఫో న్ ఉన్నా యాప్లో ఎరువులు బుక్ చేయడం, ఓటీపీలు చెప్పడంపై ఏ మాత్రం అవగాహన లేదు. ఈసారి యాసంగికి కూడా కష్టాలు తప్పేలా లేవని రైతులు ఆందోళన చెందుతు న్నారు. చాలా మంది రైతులకు ఎరువుల షాపుల పేర్లు కూడా తెలియని పరిస్థితి. యాప్లో ఎరువులను బుక్ చేసుకుంటే ఊరు, దుకాణం పేరు నమోదై ఉంటుంది. ఏ షాపుపేరు బుక్ చేస్తే అదే దుకాణానికి వెళ్లి ఐటీ నంబర్ చెబితేనే ఎరువులు ఇస్తారు. లేకపోతే ఎరువులు తీసుకోవడం కుదరదు. అది 15 రోజులు దాటితే ఎరువుల బుకింగ్ క్యాన్సిల్ అవుతుంది. ఇలాంటి సమస్యలను రైతులు ఎలా అధిగమిస్తారనేది ప్రధాన ప్రశ్న. లేకపోతే పాత పద్ధతిని ఎంచుకుంటారా అనేది వేచిచూ డాలిమరి. పంటల వివరాలు నమోదు చేసుకొని రైతులకు సాగుపై అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ శాఖకు ప్రభుత్వం కొత్త టాస్క్ అప్పజెప్పింది. యాప్లపై అవగాహన లేని రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తీర్ణాధికారులదే. డీలర్ షాపుల వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి యాప్లపై అవగాహన కల్పించాలని చెప్పడంతో అధికారులు నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇప్పటికే ఏఈవోలకు జిల్లా అధికారులు అవగాహన కల్పించే పనిలో పడ్డారు. మారుమూల గ్రామాల్లో రైతులకు అసలు సమాచారం చేరుతుందా, ఆ గ్రామాలకు ఏఈవోలువెళ్తారా అనేది పెద్ద ప్రశ్న. కామారెడ్డి జిల్లాలో 4 లక్షల 4 వేల 525 ఎకరాలు రైతులు సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ వద్ద లెక్కలుఉన్నాయి. యాసంగి పంటలకు సకాలంలో రైతులకు ఎరువులు అందుతాయో లేదా చూడాల్సిందే మరి.

# బయోగ్యాస్ ప్లాంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి

## ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య



DR. KADIYAM KAVYA
MBBS, MD
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
WARANGAL IC-399

MEMBER:
- Standing Committee on Health and Family Welfare
- Consultative Committee on Skill Development & Entrepreneurship
- National Assisted Reproductive Technology and Surrogacy Board
- Committee on Empowerment of Women

403-Narmada, MP Flats
Dr. B. D. Marg Area, New Delhi-110 001
Constituency Address:
H. No. 2-7-1041/3, Road No. 2
Kanakadurga Colony, Waddepally
Hanamkonda- 506 370
Hanamkonda District Telangana.
E-mail: drkadiyamkavyampwgl@gmail.com
Mobile : 9885856065, 9499100399

Lr.No.MP WGL(TG)/168/2025 Dated: 25-12-2025

To
The Chairman,
Oil India Limited,
Noida, Uttar Pradesh.

Respected Sir,

Sub: Request for Setting Up a CBG Plant for Sustainable Organic Waste Management in Warangal- reg.

-oOo-

This is to draw your kind attention to the rapidly increasing challenge of organic waste management in Warangal city, Greater Warangal Municipal Corporation has been witnessing sustained population growth owing to its emergence as a major educational hub, expansion of commercial activities. As a result, the daily generation of biodegradable waste from households, hotels, hostels, educational institutions, temples, and commercial establishments has increased significantly.

The Warangal Municipal Corporation is producing 400 tons of municipal waste per day, clustering of the municipal waste can be done reaching upto nearly 650 tons per day, we are ready to provide land for CBG plant establishment in my loksabha constituency. Kindly, see the feasibility and then sanction a CBG plant in Warangal.

In this context, the establishment of a Compressed Bio-Gas (CBG) plant at Warangal is both timely and essential. The city and adjoining regions offer availability of segregated organic waste in adequate quantities, supplemented by feedstock from vegetable markets, hotels, hostels, slaughterhouses, and household municipal waste Hence, I request you to kindly consider establishing a CBG plant at Warangal at the earliest.

Thanking you,

Warm Regards,
(DR.KADIYAM KAVYA)



**వరంగల్ టౌన్‌డిసెంబర్27(విజన్ ఆంధ్ర):**వరంగల్ నగరంలో సుస్థిర సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ కోసం కంప్రెస్డ్ బయో గ్యాస్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయిల్ ఇండియా లిమిటెడ్ (నోయిడా) చైర్మన్‌కు లేఖ రాశారు. విద్యా , వాణిజ్య కార్యకలాపాల విస్తరణతో వరంగల్ నగర జనాభా వేగంగా పెరుగుతోందని, దీని ఫలితంగా గృహాలు, హోటళ్లు, హాస్టళ్లు, విద్యాసంస్థలు, దేవాలయాలు, వాణిజ్య సంస్థల నుంచి భారీగా సేంద్రీయ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లేఖ ద్వారా వివరించారు.. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోజుకు సుమారు 400 టన్నుల మున్సిపల్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, క్లస్టరింగ్ ద్వారా ఈ పరిమాణం 650 టన్నుల వరకు చేరే అవకాశముందని తెలిపారు. ఈ వ్యర్థాలను సమర్థవంతంగా వినియోగించేందుకు వరంగల్‌లో ప్లాంట్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్లాంట్ ఏర్పాటు కోసం అవసరమైన స్థలాన్ని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నామని, ముందుగా సాధ్యత (ఫీజిబిలిటీ) అధ్యయనం నిర్వహించి అనంతరం ప్లాంట్ మంజూరు చేయాలని ఆయిల్ ఇండియా లిమిటెడ్‌ను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు. ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 25 కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లలో ఒక యూనిట్‌ను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. ఈ మేరకు ఆయిల్ ఇండియా లిమిటెడ్‌కు లేఖ రాసిన ఆమె, ఇప్పటికే అస్సాం, ఒడిశా రాష్ట్రాల్లో ఇలాంటి జదీ+ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు.

అదే తరహాలో వరంగల్ నగరంలోని మున్సిపల్ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ఉత్పత్తి చేసేలా ప్లాంట్‌ను ఆయిల్ ఇండియా ఏర్పాటు చేయాలని ఎంపీ తన లేఖలో పేర్కొన్నారు.వరంగల్ పరిసర ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్లు, హోటళ్లు, హాస్టళ్లు, స్లాటర్ హౌసులు, గృహాల నుంచి వచ్చే వేరు చేసిన సేంద్రీయ వ్యర్థాలు ప్లాంట్‌కు అవసరమైన ముడి పదార్థంగా సమృద్ధిగా లభ్యమవుతాయని తెలిపారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ఎంపీ డా. కడియం కావ్య పేర్కొన్నారు. వరంగల్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్లాంట్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఉపాధ్యాయులు



**పర్వతగిరి,డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :** మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను మండల విద్యాధికారి సందర్శించారు. కొత్తగా నియమితులైన మండల విద్యాధికారి బిక్షపతి ని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులందరినీ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ,పాఠశాలలో నమోదును పెంచాలని తెలిపారు. అనంతరం అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు సుభాషిణి, రామస్వామి , నవీన్ కుమార్, కిషన్ మరియు ఆఫీస్ సబార్డినేట్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**పర్వతగిరి,డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలో బోట్ల శ్రీకాంత్ తండ్రి యాకయ్య వయసు 29 సంవత్సరాలు ఎస్సీ మాదిగ వృత్తి వ్యవసాయం నాకు సబ్‌స్టేషన్ వెనకాల వ్యవసాయ భూమి ఉంది తేదీ 26- 12-25 అయిన నాడు సబ్ స్టేషన్ లో చేసే నిర్మాణం కాంపౌండ్ కూడా వాళ్లకి ఉండబడిన హద్దుకంటే దాటి ఐదు ఫీట్లు ముందుకు వచ్చి కట్టడం వలన ప్రక్కన ఉన్న కొచ్చేరు నుండి వరద పోటుకి సబ్ స్టేషన్లకు పోయే నీరు ఈ గోడ కట్టడం వలన ఇదివరకే వరద దాకిడికి దెబ్బ తినే పొలం ఈ గోడ కట్టడం వలన పూర్తిగా ముంపుకు గురవుతుంది నాతో పాటు సబ్ స్టేషన్కు విరాళం ఇచ్చిన చింతపట్ల కుటుంబ సభ్యులకు కూడా నష్టం కలుగుతుంది దీంతో చింతపట్ల సోమేశ్వరరావు తండ్రి ప్రభాకర్ రావు మరియు చింతపట్ల సోమేశ్వరరావు తండ్రి దేవేందర్ రావు మరియు మాదుగుల రాజు మాజీ ఎంపీటీసీ గార్లను పిలిపించుకొని అట్టి గోడను కడుతున్న కార్మికులతో మాట్లాడుతున్న క్రమంలో అట్టి సబ్ స్టేషన్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కన్నెబోయిన యాకయ్య తండ్రి ఉప్పలయ్య వయసు 33 సంవత్సరాలు సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేయకుండా సదర్ కాంట్రాక్టర్గా వ్యవరిస్తుండగా మేము సబ్ స్టేషన్కు సంబంధించిన విరాళంగా ఇచ్చిన పత్రాలు తీసుకువచ్చి చూపించమని పలుమార్లు చెప్పిన వినకుండా దౌర్జన్యంగా మమ్మల్ని అక్కడ నుండి వెళ్లిపొమ్మని మాపట్ల అసభ్యంగా బూతులు తిడుతూ అప్పుడు తీయని వీడియో మేము తిడుతున్న వీడియోలు తీసి వైరల్ చేసి నాకు మరియు నేను పిలిపించిన గ్రామ పెద్ద మనుషులైన రైతులైన మాకు ప్రతిష్టకు భంగం కలిగించిన సదర్ వ్యక్తిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మాకు న్యాయం చేయాల్సింది కోరుచున్నాము

# మహిళా భద్రతకు పెద్దపీట

**గతేడాది కంటే తగ్గిన లైంగిక దాడి, గృహహింస కేసుల**
**షీటీమ్స్ పర్యవేక్షణతో ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట**
**మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం**
**ఒక్క ఏడాదిలోనే 196 కేసులు.. 482 మంది అరెస్ట్**
**వరంగల్ సీపీ పరిధిలో మొత్తం 14,456**
**వాటిలో 65 శాతం కేసులకు పరిష్కారం**
**-వార్షిక నివేదిక వెల్లడించిన సీపీ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :**మహిళల భద్రత విషయంలో వరంగల్ కమిషనరేట్ పోలీసులు మెరుగైన ఫలితాలను సాధించారు. 2025 వార్షిక నేర నివేదికను సీపీ సన్ ప్రీత్ సింగ్ శనివారం విడుదల చేశారు. ఈమేరకు వరంగల్లోని కమిషన రేట్ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. గతేడాది నమోదైన నేరాలను పోలుస్తూ, ఈ ఏడాది నేరాలను వివరించారు. కమిషనరేట్ పరిధిలో గతేడాది 145 లైంగిక దాడి కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఆ సంఖ్య 132కు తగ్గింది. వరకట్న వేధింపుల నేపథ్యంలో వివాహిత మరణాల సంఖ్య గతేడాది పది ఉండగా, ఈ సారి అది నాలుగుకు పడిపోయింది. అలాగే గతేడాది గృహ హింస కేసులు 624 నమోదు కాగా, ఆ సంఖ్య ఇప్పుడు 576కి తగ్గింది. బాలికలు, యువతల అపహరణ కేసుల సంఖ్య సైతం 183 నుంచి 148కి పడిపోయింది. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ విభాగం కూడా సానుకూల ఫలితాలు సాధించింది. ఆ విభాగ పర్యవే క్షణ కారణంగా ఈ ఏడాది బహిరంగ ప్రదేశాలో ఆకతాయిల వేధింపులు ఆగిపోయాయి. ఒకటి.. అరా తప్పు.. పెద్దగా కేసులేవీ నమోదు లేదు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చూపిన అప్రమత్తత వల్ల మహిళలపై జరిగే నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టడం విశేషం. మరోవైపు వేలిముద్రల సేకరణ ద్వారా పాత నేరస్తులను గుర్తించే ప్రక్రియను పోలీసులు వేగవంతం చేశారు. సీసీ కెమెరాల నిఘాను పెంచడం ద్వారా దొంగతనాలకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.-మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదంమత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు ఉక్కుపా దం మోపుతున్నారు. ఈ ఏడాది 196 గంజాయి కేసులు నమోదు చేసి 482 మందిని అరెస్ట్ చేశారు. సుమారు 1700 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 8.62 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే అంతర్రాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా ఉంచారు. యువత మత్తుకు బానిస కాకుండా కళా శాలల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గంజాయి సాగు చేసే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడానికి వెనుకాడబోమని సీపీ హెచ్చరించారు.-సవాల్ గా సైబర్ నేరాలుసైబర్ నేరాలు ఈ ఏడాది పోలీసులకు పెద్ద సవాలుగా మారాయి. కమిషనరేట్ పరిధిలో 630 సైబర్ కేసులు నమోదు కాగా బాధితులకు రూ.19.70 లక్షల తిరిగి ఇప్పించారు.

-ట్రాఫిక్ విభాగంలోరోడ్డు ప్రమాదాల నివారణలో వరంగల్ సీపీ ట్రాఫిక్ విభాగం కీలక పాత్ర పోషించింది. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య 471 ఉండగా ఈసారి అది 443కు తగ్గింది. గాయపడిన వారి సంఖ్య సైతం 1115 నుండి 1,024కు పడిపో యింది. ప్రమాదకరమైన మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు అదుపులోకి వచ్చాయి. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన



చర్యలు తీసుకుంటున్నారు. అతివేగం వల్ల జరిగే ప్రమాదాల గురించి వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు.
ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై భారీగా జరిమానాలు విధిస్తున్నారు.-65శాతం కేసులకు పరిష్కారంన్యాయస్థానాల్లో నేరస్తులకు శిక్షలు పడేలా చేయడంలో వరంగల్ పోలీసులు ముందంజలో ఉన్నారు. ఈ ఏడాది 142 కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు అయ్యాయి. వీరిలో 16 మందికి జీవిత ఖైదు పడగా ముగ్గురికి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. కోర్ట్ మానిటరింగ్ సెల్ పనితీరు వల్ల శిక్షల శాతం 42 నుండి 45 శాతానికి పెరిగింది...

సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టడం వల్ల నేరస్తులకు శిక్షలు పడుతున్నాయి.

తప్పు చేసిన వారికి శిక్ష పడుతుందనే భయం నేరాల తగ్గుదలకు దోహదపడుతుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఏడాది కమిషనరేట్ పరిధిలో మొత్తం 14,456 కేసులు నమోదు కాగా వాటిలో 65 శాతం కేసులను పోలీసులు పరిష్కరించారు. ఆస్తులకు సంబంధించిన నేరాలు స్వల్పంగా పెరిగినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇళ్లలో చోరీల సంఖ్య గతేడాద్ 306 ఉండగా, ఈ సంవత్సరం అది 355కి పెరిగింది. వాహనాల దొంగతనాలు 203 నుంచి 245కి పెరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పగటిపూట జరిగే దొంగతనాలు 110 నుంచి 123కు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో చోరీల నియంత్రణకు రాత్రిపూట మరింత గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ తెలిపారు.

# నేడే నేరెళ్ల వేణుమాధవ్ జయంతి

**మిమిక్రీకి ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన కళాకారుడు**

**ఓరుగల్లు కు వన్నె తెచ్చిన కళాకారుడు వేణుమాధవ్**

**వరంగల్ టౌన్.డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :** ప్రపంచస్థాయి గుర్తింపుతెచ్చిన కళాకారుడు నేరెళ్ల వేణుమాధవ్. కడుపుబ్బ నవ్వించే ప్రదర్శనలతో తనకంటూ ఒక గుర్తింపు పొందారు. ధ్వన్యనుకరణ సామ్రాట్ బిరుదు పొంది తెలంగాణకు పేరు తీసుకొచ్చిన నేరెళ్ల మనమధ్య లేకపోయినా ఆయన అనుకరించిన మిమిక్రీ, తయారు చేసిన కళాకారులు ఎందరో కళ్ల ముందరే ఉన్నారు. ఈ నెల 28న వేణుమాధవ్ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం..వరంగల్ మట్టెవాడకు చెందిన నేరెళ్ల శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు వేణుమాధవ్ 1932, డిసెంబర్ 28న జన్మించారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో చదువుకుంటూనే సాంస్కృతిక కార్యక్రమాల వైపు మక్కువ చూపేవారు. ఆనాడు ఎక్కువగా ఇంగ్లిషు సినిమాలు చేస్తూ వాటిలో ఆర్టిస్టు గొంతులు, ముఖ్య సన్నివేశాలను విద్యార్థుల ముందు బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌ను వినిపించేవారు. ఆ తర్వాత ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ, అనేక మిమిక్రీ ప్రదర్శనలు చేసి విద్యార్థులను ఆకట్టుకున్నారు. డిగ్రీ పూర్తి చేసిన తర్వాత స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో 1947లో తొలి మిమిక్రీ ప్రదర్శన ఇచ్చి మంచి గుర్తింపు పొందారు. 1953లో రాజమండ్రిలో మలి ప్రదర్శన మిమిక్రీ ద్వారా మరెంతో ఎత్తుకు చేరుకున్నారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు..1947 నుంచి ఊపందుకున్న మిమిక్రీ ప్రదర్శనలు అంచెలంచెలుగా



అంతర్జాతీయ స్థాయికి చేరుకున్నాయి. తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లో కూడా మిమిక్రీ ప్రదర్శనలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఐక్యరాజ్యసమితిలో కూడా ప్రదర్శన చేసి భారతదేశానికి వన్నె తెచ్చారు. వేణుమాధవ్ మిమిక్రీతో పాటు రాజకీయరంగంలో కూడా ప్రవేశం పొందారు. 1972 నుంచి 1978 వరకు ఎమ్మెల్సీగా, ఏపీ లెజిస్లేటివ్ సభ్యుడిగా, సంగీత నాటక అకాడమీ సభ్యుడిగా పనిచేశారు. చివరకు 2018, జూన్ 19న కన్నుమూశారు. ఈ నేపథ్యంలో ఆయన పేరుమీద హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో ప్రత్యేకంగా కళా ప్రాంగణం నిర్మించి, విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ కవి అంపశయ్య నవీన్ అధ్యక్షతన జరిగే సభలో ముఖ్య అతిథిగా ప్రముఖ గాయకుడు వరంగల్ శ్రీనివాస్, విశిష్ట అతిథిగా ఫన్‌స్టార్ శివారెడ్డి, డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, జబర్దస్త్ ఫేమ్, సినీ నటుడు రాకింగ్ రాకేశ్ పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి రామాచంద్రమౌళికి పురస్కారం అందజేసి, సన్మానించనున్నారు.

# సత్యసాయినగర్ లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



**వరంగల్,డిసెంబర్27(విజన్ ఆంధ్ర) :**వరంగల్ నగరంలోని నాయుడు పెట్రోల్ పంపు సత్యసాయి నగర్ లో శనివారం రోజున 15వసారి అయ్యప్ప మాల ధరించిన కొండ్రెడ్డి నవీన్ రెడ్డి నివాసంలో మహా అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు పడి పూజను వేద బ్రాహ్మణుడు వీరవెల్లి వేణుగోపాల్ చార్యులు వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎర్రవెల్లి ప్రదీప్ రావు అయ్యప్ప స్వామి ఆశీర్వాదం పొందారు ఈ కార్యక్రమంలో కొండ్రెడ్డి నవీన్ రెడ్డి బైరెడ్డి సోమిరెడ్డి గీత కరుణాకర్ రెడ్డి పస్తం బిక్షపతి పార్వతి శంకర్ మిట్టపల్లి కపిల్ గండ్రాతి కుమార్ షేర్ల అనిల్ కన్నె రవి చాపల నాగరాజు భాస్కర్ కుమార్ రావుల నాగరాజు గుడికందుల శివకుమార్ కందగట్ల జీవన్ చిట్టి ఈశ్వర్ తదితరు అయ్యప్పలు హాజరయ్యారు అనంతరం మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రంగశాయిపేట మామునూరు తిమ్మాపూర్ లక్ష్మీపురం పింఛన్పూర్ శంభునిపేట తదితర ప్రాంతాల నుంచి అయ్యప్ప స్వాములు ఘనంగా హాజరయ్యారు.